# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 200 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శనివారం 09 మార్చి 2024 | పేజీలు : 12 | వెల: 2/-







## 11న ఎస్‌బిఐల ముందు నిరసన

- సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు

- ఎన్నికల బాండ్ల వివరాలు ప్రకటించాలని డిమాండ్




**విశ్వం వాయిస్ న్యూస్ :** ఎన్నికల బాండ్ల వివరాలు ప్రకటించాలని డిమాండ్‌చేస్తూ ఈ నెల 11వ తేదీన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) బ్రాంచ్‌ల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని తీర్పు ఇచ్చిన సుప్రీంకోర్టు, గత నాలుగేళ్లలో అమ్మిన బాండ్లు, వాటిని కొన్న వారి సమస్త సమాచారాన్ని ఎన్నికల సంఘానికి మార్చి 6వ తేదీలోగా బ్యాంకు అందించాలని, 13వ తేదీలోగా ఆ వివరాలను ఎన్నికల కమిషన్ బహిర్గతపరచాలని సుప్రీంకోర్టు తీర్పులో ఆదేశించిందని ఆయన తెలిపారు. సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడంలో ఎస్‌బిఐ విఫలమైందని ఆయన పేర్కొన్నారు. ఆ సమాచారాన్ని ఇవ్వడానికి ఎస్‌బిఐకి ఇచ్చిన మూడు వారాల గడువు ముగిసిందని పేర్కొన్నారు. ఆ వివరాలు వెల్లడించడానికి బదులు ఎస్‌బిఐ గడువు ముగుస్తున్న తరుణంలో మరో 116 రోజులు అదనపు గడువు కావాలని కోర్టును ఆశ్రయించి, జూన్ 30 కల్లా కోరిన సమాచారమంతా అందజేస్తామని తెలిపిందని పేర్కొన్నారు. అంటే ఎన్నికలు ముగిసేవరకూ బాండ్ల వివరాలు వెల్లడించకుండా పన్నాగం పన్నిందని స్పష్టమవుతోందని పేర్కొన్నారు. తన కార్యాకలాపాలన్నిటినీ డిజిటలైజ్ చేసిన ఎస్‌బిఐ ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాలను కొద్దిరోజుల్లో పొందుపరిచి ఇవ్వలేక పోయిందంటే నమ్మశక్యంగా లేదని తెలిపారు. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఒత్తిళ్ల కారణంగానే ఎస్‌బిఐ సహించరాని ఈ వైఖరి తీసుకుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాలను ఎస్‌బిఐ అందజేసేలా సుప్రీంకోర్టు చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు. వెంటనే ఎన్నికల బాండ్ల వివరాలను

# పొంతన కోసం పడిగాపులు

## ఢిల్లీలోనే చంద్రబాబు, పవన్

### బిజెపి పెద్దలతో భేటీ రేపటికి వాయిదా - సీట్ల పంపకాలపై కసరత్తు



**విశ్వం వాయిస్ న్యూస్ :** బిజెపితో పొంతన కోసం టిడిపి, జనసేన న్యూఢిల్లీలోనే పడిగాపులు పడుతున్నాయి. పొత్తులు, సీట్ల సర్దుబాటు కోసం గురువారం ఢిల్లీ వెళ్లిన ఇరువురు పార్టీల అధినేతలు చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ బిజెపి పెద్దలతో సమావేశం కోసం శుక్రవారం రోజంతా నిరీక్షించారు. కేంద్ర హోం మంత్రి, బిజెపి కీలక అగ్రనేత అమిత్ షా, ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు జెపి నడ్డాతో రెండో దఫా చర్చల కోసం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలవాల్సి ఉంది. అయితే అమిత్ షా పార్టీ అంతర్గత చర్చల్లో ఉండటంతో అపాయింట్ మెంట్ ఇవ్వలేదని తెలుస్తోంది. దీంతో టిడిపి నేత గల్లా జయదేవ్ నివాసం (అశోక రోడ్డు 50)లో చంద్రబాబు, హోటల్ తాజ్ మాన్ సింగ్‌లో బస చేసిన పవన్ కళ్యాణ్ శుక్రవారం ఉదయం నుంచి బిజెపి నేతల కబురు కోసం వేచిచూస్తూ కాలం గడిపారు. చివరికి కమలం అధినేతల నుంచి కబురు రాకపోవడంతో భేటీ (శనివారం)కి వాయిదా పడినట్లు తెలిపారు. అమిత్ షా శనివారం ఉదయం పాట్నాకు వెళాల్సివుంది. అదే రోజు పాట్నా బయల్దేరేలోగా ఉదయం 10-11 గంటల మధ్యలో చంద్రబాబు, పవన్‌తో ఆయన భేటీ అవుతారని సమాచారం. ప్రధానంగా సీట్ల సంఖ్యపై మరింత స్పష్టత కోసమే ఈ భేటీలో చర్చించనున్నట్లు తెలిసింది. బిజెపి, జనసేనకు 8 లోక్‌సభ, 30 నుంచి 35 అసెంబ్లీ స్థానాలు ఇచ్చేందుకు టిడిపి సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. అయితే 8 లోక్‌సభ, 11 అసెంబ్లీ స్థానాలు తమకు కావాలని బిజెపి డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. ఈ ప్రతిపాదనకు కూడా చంద్రబాబు ఓకే చెప్పే వీలుందని చర్చ జరుగుతోంది.




## గ్యాస్ సిలిండర్ ధర రూ.100 తగ్గింపు

**విశ్వం వాయిస్ న్యూస్ :** వంట గ్యాస్ సిలిండర్ ధరను రూ. 100 తగ్గిస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం ప్రకటించారు. తాజా తగ్గింపుతో 14.2 కేజీల ఎల్‌పిజి సిలిండర్ ధర ఢిల్లీలో రూ.803గా ఉంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు కానుకగా ఈ తగ్గింపును మోడీ అభివర్ణించారు. బిజెపి అధికారంలోకి వచ్చిననాటి నుంచి పదేపదే ఇంధన ధరలు పెంచుతూ వచ్చిన మోడీ సర్కార్ ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలోనే వంట గ్యాస్ ధర తగ్గించి నాటకాలు ఆడుతోందని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. 2021-23 మధ్యలోనే ఏకంగా సిలిండర్ ధర రూ.300 చొప్పున పెరిగింది. కోవిడ్ విపత్తు సమయంలోనూ బిజెపి ప్రభుత్వం కనికరం లేకుండా ఇంధన ధరలు బాదేసింది. 2020 జూన్ నుంచి వంట గ్యాస్‌పై సబ్సిడీని సైతం మోడీ ప్రభుత్వం నిలిపింది. 'ఉజ్వల' లబ్ధిదారులకు మాత్రమే ప్రస్తుతం సబ్సిడి ఉంది.

## ఏజెన్సీలో ఆదివాసీ జన రక్షణ దీక్షలు

### 10న మన్యం బంద్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్



**విశ్వం వాయిస్ న్యూస్ :** ఆదివాసీల హక్కుల రక్షణ కోసం ఈ నెల 10న చేపట్టనున్న ఏజెన్సీ బంద్‌కు మద్దతుగా సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీ జన రక్షణ దీక్షలు చేపట్టారు. జిఒ నెంబర్ 3కి చట్ట బద్ధత కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆర్డినెన్స్ జారీ చేయాలని, గిరిజన ప్రాంతంలో వంద శాతం ఉద్యోగాలను ఆదివాసీ అభ్యర్థులకే కల్పించాలని, స్పెషల్ డిఎస్‌సి విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ గిరిజన సంఘం, ఏజెన్సీ ప్రత్యేక డిఎస్‌సి సాధన కమిటీ ఈ నెల 10న ఏజెన్సీ బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఈ దీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ గిరిజన సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న ఏజెన్సీ బంద్‌కు మద్దతుగా ప్రతి ఒక్కరూ పాల్గని జయప్రదం చేయాలని కోరారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో దీక్షలనుద్దేశించి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం మాట్లాడుతూ మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రంలోని వైసిపి సర్కారు పూర్తిగా తలగ్గి గిరిజన చట్టాలను, హక్కులను కాలరాస్తోందన్నారు. గిరిజన ప్రాంత సమస్యలు పరిష్కరించకుండా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను నిర్వీర్యం చేసి ఆదివాసీల బతుకుల్లో చిచ్చుపెట్టిందని విమర్శించారు. గిరిజనులను పట్టించుకోని బిజెపి, వైసిపి, టిడిపి, జనసేనలను వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని కోరారు. ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర మాట్లాడుతూ.. ఆదివాసీ మాతృభాష వలంటీర్లను రెన్యువల్ చేయాలని, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ ఎదుట దీక్షలను సిపిఎం సీనియర్ రాష్ట్ర నాయకులు ఎం.కృష్ణమూర్తి ప్రారంబించి మాట్లాడుతూ గిరిజనులకు నష్టం చేసే విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్నాయని తెలిపారు. అందులో భాగంగానే ఏళ్ల తరబడి పోరాడి సాధించిన హక్కులను కాలరాస్తూ గిరిజనులకు ద్రోహం చేస్తున్నాయని విమర్శించారు. వన సంరక్షణ పేరుతో బిజెపి ప్రభుత్వం 1/70 చట్టానికి తూట్లు పొడుస్తోందని, ఐదో షెడ్యూల్లో ఉన్న గిరిజన సంపదైన గనులు, ఖనిజాలు, విలువైన భూములను కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకు నైవేధ్యంగా పెడుతోందని దుయ్యబట్టారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, గిరిజన నిరుద్యోగులకు స్పెషల్ డిఎస్‌సి విడుదల చేయాలని, రద్దు చేసిన జిఒ 3పై ఆర్డినెన్స్ ఇవ్వాలని, అటవీ భూముల చట్ట సవరణ రద్దు చేసి 1/ 70 చట్టాన్ని పగడ్బందీగా అమలు చే%యి%లని డిమాండ్ చేశారు.

## అక్కచెల్లెమ్మలకు జగన్ నమ్మకద్రోహం

### ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ ఆరోపణలు



**విశ్వం వాయిస్ న్యూస్ : అద్దంకి :** చేయూత, ఆర్థిక సహాయం పేరుతో అక్క, చెల్లెమ్మలను సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నమ్మద్రోహం చేశాడని ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ ఆరోపించారు. పట్టణంలో వివిధ కార్యక్రమాలకు హాజరైన ఆయన కార్యకర్తలతో మాట్లాడారు. స్థానిక నేతలతో మాట్లాడుతూ మహిళా దినోత్సవాన్ని కూడా రాష్ట్రంలో మహిళలు ఆనందంగా జరుపుకునే పరిస్థితి లేదని అన్నారు. మాటల్లో నా అక్కచెల్లెమ్మలంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పే జగన్‌రెడ్డి చేతల్లో మహిళలను నట్టేట ముంచుతున్నాడని ఆరోపించారు. అనకాపల్లిలో చేయూత 4వ విడత నిధుల విడుదల సందర్భంగా సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహిళలను ఉద్ధరించినట్లు ఉత్తర కుమార ప్రగల్భాలు పలకడం సిగ్గుచేటని అన్నారు. ఎన్నికలకు ముందు చేయూత పథకం కింద 45ఏళ్లు దాటిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మహిళలకు రూ.3వేల చొప్పున పెన్షన్ ఇస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక పెన్షన్ ఇవ్వకపోగా ఐదేళ్లకు కలిపి రూ.75వేలు ఆర్థికసాయమని మడమ తిప్పడం వాస్తవం కాదాని ప్రశ్నించారు. జగన్ రెడ్డి చేసిన మోసంతో ఇప్పటివరకూ ఒక్కో మహిళకు రూ.1.05లక్షల చొప్పున నష్టం జరిగిందని తెలిపారు. ఇది మహిళలను మోసం చేయడం కాదా జగన్ రెడ్డీ? అని ప్రశ్నించారు. మహిళలను తోబుట్టువుల్లా చూసి మహిళలకు ఆస్తిలో సగభాగం హక్కు కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని అన్నారు. మహిళల ఆత్మగౌరవాన్ని నిలబెట్టి, వారిలో ఆత్మవిశ్వాసం నింపి, ఆర్థిక స్వాలంబనకు నిరంతరం టిడిపి పనిచేస్తుందని తెలిపారు. మహిళా సంక్షేమానికి ఈ ఐదేళ్లలో జగన్‌రెడ్డి చేసింది శూన్యమని అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు చంద్రబాబు అమలు చేసిన అనేక పథకాలను రద్దు చేసిన జగన్ మహిళా ఉద్ధారకుడిగా మాట్లాడటం దుర్మార్గమని అన్నారు. పిన్నమ్మ తాళి తెంచిన నరహంతకుల్ని రక్షిస్తున్న జగన్‌రెడ్డి మహిళా ద్రోహి కాదా? అని అన్నారు. చెల్లికి ఆస్తిలో భాగం ఇవ్వని జగన్‌రెడ్డి మోసగాడు కాదా? అని ప్రశ్నించారు. సొంత చెల్లెళ్లకే న్యాయం చేయలేని జగన్‌రెడ్డి రాష్ట్రంలోని ఆడబిడ్డలను ఉద్ధరిస్తాడా? అని అన్నారు. జీతాలు పెంచమని వేడుకున్న అంగన్‌వాడీ, ఆశా వర్కర్లను పోలీసులతో లాఠీచార్జ్ చేయించడం, ఏపీని అత్యాచారాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చడం మహిళల పట్ల జగన్‌రెడ్డి చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. జగన్‌రెడ్డి చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరని అన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మహిళలే గద్దె దించుతారని గొట్టిపాటి పేర్కొన్నారు.

# ఆసక్తిగా అంచనాలకు అందని రామచంద్రపురం రాజకీయాలు?

### రామచంద్రపురం నియోజకవర్గంలో టిడిపి, జనసేనలో కుమ్ములాట!

### జనసేన,టీడీపీ మధ్యలో వైసీపీ విజయం దక్కెనా?

**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్**

రానున్న సాధారణ ఎన్నికలులో రామచంద్రపురం అసంబ్లీ అభ్యర్థులుకన్నా నియోజకవర్గం ప్రజలు చాలా ఉత్కంఠంగా ఎదురు చూసే పరిస్థితి నెలకొంది. వివరలలోకి వెళ్ళితే రామచంద్రపురం రాజకీయం రెండు సామజిక వర్గాలైన కాపు,శెట్టిబలిజ మధ్య పోరు.అలాంటిది గత ఎన్నికలులో టీడీపీ నుండి పోటీ చేసిన తోట త్రిమూర్తులు ఓడిపోయినా తరువాత వైస్సార్ పార్టీ తీర్థం పుచ్చుకుని మండపేట ఇంచార్జ్ గా వెళ్లిన సంగతి తెలిసినదే. అయితే గత ఎన్నికలులో వేణుగోపాలకృష్ణ గెలిచి మంత్రి పదవి వరించినా అనుకోను పరిస్థితులు ప్రజా వ్యతిరేకత వల్ల అదే కమ్మ సామజిక వర్గానికి చెందిన వైసీపీ నాయకుడు గట్టిగా పట్టువదలకుండా ప్రయత్నం చేయడంవలన వేణు రాజమండ్రి రూరల్ కి వెళ్లడం తెలిసినదే,అయితే రామచంద్రపురం ఇంచార్జ్ గా పిల్లి సూర్యప్రకాష్ ని వైసీపీ కేడర్ నియమించడం జరిగిన తరువాత పార్టీ కార్యక్రమంలో ఆయన ప్రజలులో ప్రతి నిత్యం వుంటున్నారు. ఇది ఇలా ఉండగా టీడీపీ జనసేన ఉమ్మడి పొత్తు వలన రామచంద్రపురం అభ్యర్థిని ఇంకా ఎంపిక చేయకపోవడం ప్రజలలో అనుమానంతో కూడుకున్న ప్రశ్న మొదలైంది.అసలు టిడిపి జనసేన పొత్తులో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎవరిని ఎంపిక చేస్తారో ఎవరికి సపోర్ట్ చేయాలో అని నియోజవర్గంలో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారనేది వాస్తవం.అయితే బీసీ వర్గానికి చెందిన రెడ్డి సుబ్రమణ్యాన్ని టిడిపి ఇంచార్జిగా నియమించి బాధ్యతలు తీసుకున్న సంగతి తెలిసినదే. అయితే ఇప్పుడు సుబ్రహ్మణ్యం కాదని వాసంశెట్టి సుభాష్ కు టికెట్ ఇస్తున్నారా అనే విషయం బయటకు రావడం వలన మొన్న జరిగిన టిడిపి జనసేన ఆత్మీయ సమావేశంలో సుభాస్ కి టిక్కెట్ ఇవ్వకూడదని వ్యక్తం చేసిన తెలిసిందే,ఒకవేళ వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురం నియోజవర్గం నుండి టిడిపి,జనసేన ఉమ్మడి అభ్యర్థిగా టికెట్ ఇస్తే నియోజకవర్గంలో ఉన్న దళిత సంఘాలలో వ్యతిరేకత ఉండటం వలన అంతగా మద్దతు లభించదని విశ్లేషణ. అయితే జనసేన తరపున లోకల్ అభ్యర్థిగా పోలిశెట్టి చంద్రశేఖర్ కాదని నాన్ లోకల్ గా ఉన్న ఎమ్మెల్యే టికెట్ ఆశించే అభ్యర్థిలలో ఎవరికైనా టికెట్ ఇస్తే దాదాపు వైఎస్ఆర్ పార్టీ విజయానికి చేరుకునే అవకాశాలున్నాయని విశ్లేషణ. ఇక టిడిపి,జనసేన పొత్తులో అంతర్గత మంతనాలు జోరుగా సాగడం వలన ఇప్పటికే ఎటు తెల్చని విషయంగా రామచంద్రపురం నియోజవర్గం అభ్యర్ధి ఎవరని,రాజకీయంగా ఎంతో అనుభవం వున్నా టిడిపి పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కూడా సరైన నిర్ణయం తీసుకోవడం లేదని,టిడిపి కార్యకర్తలులో ఆందోళన మొదలైంది.ఒకవేళ చంద్రబాబు,పవన్ కళ్యాణ్ నిర్ణయం మేరకు సుభాస్ కి టిక్కెట్ ఇచ్చినా ఆయనకు ఆర్థికంగా సపోర్టు ఉన్నప్పటికీ కలుపుగోలు తనం లేదని విమర్శలున్నాయి. అయితే ఇలా ఎంతమంది అయినా నియోజవర్గం నుండి టిక్కెట్ ఆశించి ప్రయత్నం చేసినా టిడిపి నుండి ఒక విధంగా చెప్పాలంటే రెడ్డి సుబ్రమణ్యమే బెటర్ అంటున్న స్థానిక ప్రజానీకం అభిప్రాయం.అలానే జనసేన పార్టీ నుండి గత కొన్ని సంవత్సరాలుగా పార్టీని నమ్ముకుని ఉన్న మరియు అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తున్న పోలిశెట్టి చంద్రశేఖర్ కె వస్తుందంటున్నారు. నిన్న మొన్నటి వరకు వైసిపిలో తిరిగిన సుభాష్ పార్టీకి ఫండ్ ఇచ్చి టిక్కెట్ ఆశిస్తున్నారని గుసగుసలు వినబడుతున్నాయి.

టిడిపి,జనసేన పొత్తు కుదిరినప్పటికీ టిడిపిలో అభ్యర్థుల మధ్య పోటాపోటీగా ఎవరికి వారు వ్యక్తిగతంగా ప్రయత్నాలు గట్టిగానే చేస్తున్నారు. బీసీలకు ఏదో చేస్తారని నమ్మి గెలిపించిన వేణు మోసం చేశారనే ప్రశ్నలు వున్నాయి.ఇప్పుడు రామచంద్రపురంలో సీటు లేదనిసరికి కనీసం అటువైపే చూడడం మానేశారు అనేది వాస్తవం. నిన్నటి వరకు మంత్రి హోదాలో చేసిన వేణుగోపాలకృష్ణ నియోజవర్గం విషయంలో సైలెంట్ గా ఉన్నారు అన్నది వాస్తవం. ఇకపోతే బీసీలు మధ్య సఖ్యత లేకపోవడంతో సుభాష్ కి సీట్ ఇస్తే దళితులు మొత్తం టిడిపిని ఓడిస్తాం అంటూ విమర్శలున్నాయి.సుభాష్ కు రామచంద్రపురంలో దళితులు నుంచి పూర్తి వ్యతిరేకత ఉండటం వలన వైసీపీ కి ప్లస్ అయ్యే అవకాశాలున్నాయి.సుభాష్ ఇస్తే పెట్రోల్ పోసుకొని అంటించుకుంటామంటూ దళిత నాయకులు హెచ్చరికలు కూడా చెయ్యడం నియోజకవర్గంలో జరిగింది.సుభాష్ పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ ఉన్నప్పటికీ ప్రజల్లో పూర్తి వ్యతిరేకత ఉండటం కూడా వైసీపీకి విజయానికి అవకాశాలు ఎక్కువ. ముగ్గురు,నలుగురు నాయకులను వెంటబెట్టుకుని బిసి కోటాలో సీటు ఆశించడం అత్యాశే గాని ప్రజా సమస్యలుపై పోరాడే నాయకులు లేకపోవడం వలన రామచంద్రపురం లో టిడిపికి,జనసేన పార్టీలకు ఎదురుగాలి వీస్తుందా అంటే అవుననే సంకేతలున్నాయి.

ఇక రామచంద్రపురం నియోజకవర్గం నుండి జనసేన అభ్యర్థి వైపు మొగ్గ చూపుతున్న స్థానిక ప్రజానీకం,అయితే అనుకోని విధంగా కాదు కూడదని సీటు టిడిపికి కేటాయిస్తే ఓటమి తప్పేలా లేదు అని ప్రజాభిప్రాయం.అయితే ఎన్నికలు కోడ్ ముందే టీడీపీ జనసేన అభ్యర్థి ఎంపిక చేస్తారు కాబట్టి ప్రజలలో ఎదురయ్యే పరిణామాలు మరియు గెలుపు తథ్యం అని ప్రయత్నం చేస్తున్న పిల్లి సూర్యప్రకాష్ అంచనాలు రామచంద్రపురం నియోజకవర్గం రాజకీయాలు రహస్యంగా ఆలోచనలుకు అందని విధంగా వున్నాయి.అయితే రామచంద్రపురం పొత్తులో భాగంగా జనసేన పార్టీ అభ్యర్థిని బరిలోకి దింపాలని అధిష్టానం ఆదేశాలు జారి చేసే అవకాశాలు వున్నాయి.

## ఆత్మీయంగా మహిళా దినోత్సవ వేడుకలు



**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం మోడరన్ అమ్మ హాస్టల్ నందు మోడరన్ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థినిలతో మోడరన్ విద్యా సంస్థలు అధినేత లయిన్ జి.వి.రావు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఆత్మీయంగా జరిగాయి.ఈ సందర్భంగా మహిళా సాధికారతను తెలియజేసే పలు చలనచిత్రాల్లోని గీతాలను ప్రదర్శించటం అందరినీ ఆకట్టుకుంది.అనంతరం జి.వి.రావు మాట్లాడుతూ స్త్రీ లేకపోతే జననం లేదు,గమనం లేదని, ప్రకృతి,పంచభూతాలు కూడా స్త్రీ తత్వాన్ని, వ్యక్తిత్వాన్ని గొప్పగా ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు.ఈసందర్భంగా జి.వి.రావు హాస్టల్ విద్యార్థులతో ఆత్మీయంగా మమేకమయ్యారు.ఈ కార్యక్రమంలో మోడరన్ అకడమిక్ డైరెక్టర్స్ ఎ.రమాదేవి,ఆర్.ఉమాదేవి,మోడరన్ సిబ్బంది పాల్గొన్నారు.




# క్రీడల పట్ల ఆసక్తిని పెంచాలి

**విశ్వం వాయిస్ న్యూస్ : బాపట్ల :** విద్యార్థుల్లో క్రీడాశక్తిని వెలికి తీసి ప్రోత్సహించే దిశగా పాఠశాల స్థాయిలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు మునిసిపల్ హై స్కూల్ హెచ్ఎం బి రాజశ్రీ అన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా నెహ్రూ యువ కేంద్రం యూత్ ఎఫైర్స్, స్పోర్ట్స్ ఆధ్వర్యంలో స్థానిక మునిసిపల్ హైస్కూల్లో శుక్రవారం నిర్వహించిన పురుషుల వాలీబాల్, కబడ్డీ క్రీడా పోటీలను ఆమె ప్రారంభించారు. పోటీల్లో మున్సిపల్ హైస్కూల్ వాలీబాల్ జట్టు విన్నర్స్‌గా, ముత్తాయపాలెం జెడ్పి హైస్కూలు విద్యార్థులు రన్నర్స్‌గా నిలిచారని తెలిపారు. కబడ్డీలో బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులు ప్రధమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. నెహ్రూ యువ కేంద్రం జిల్లా యూత్ ఆఫీసర్ కిరణ్మయి దేవిరెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన క్రీడా పోటీలను నేషనల్ యూత్ వాలంటరీ శీలం త్రినేత్ర రెడ్డి, మున్సిపల్ హై స్కూల్ పిడి కత్తి శ్రీనివాసరావు, పూల నాగేశ్వరరావు పర్యవేక్షించారు.

# మేత పోరంబోకు భూములు పంచాల్సిందే పేదల భూపోరాటం



**విశ్వం వాయిస్ న్యూస్ : వెంకటగిరి రూరల్ :** తిరుపతి జిల్లా వెంకటగిరి రెవెన్యూ పరిధిలోని మేత పోరంబోకు భూములను పంచాలని డిమాండ్ చేస్తూ పేదలు భూపోరాటం చేపట్టారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న ఫలితం లేకపోవడంతో సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం ఆ భూములను ఆక్రమించారు. 150 మంది పేదలకు ఒకొక్కకరికి రెండు ఎకరాల చొప్పున భూములు పంచాలని డిమాండ్ చేశారు. ముళ్లకంపలను తొలగించి సుమారు 250 ఎకరాల్లో ఎర్రజెండాలు పాతారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, డివిజన్ నాయకులు వడ్డిపల్లి చెంగయ్య మాట్లాడారు. వెంకటగిరి రూరల్ పరిధిలోని పెట్లూరు పంచాయతీ సర్వే నంబర్ ఒకటిలో 238 ఎకరాల 98 సెంట్లు, సర్వే నంబర్ 12లో 519 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందన్నారు. గత పదేళ్లుగా ఈ భూముల్లోకి పేదలు వెళ్లకుండా ఫారెస్టు అధికారులు అడ్డుకుంటున్నారని తెలిపారు. ఈ విషయంపై అధికారులకు అనేక పర్యాయాలు వినతిపత్రాలు అందజేశామని చెప్పారు. వనసంరక్షణ సమితులకు భూములు కేటాయించామని అధికారులు కుంటిసాకులు చెబుతున్నారని, ఇవే సర్వే నంబర్లలో జగనన్న ఇళ్లకు ప్లాట్లు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. పేదలకు భూములు పంచేంత వరకూ ఈ భూ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పద్మమ్మ, రమణయ్య పేదలు పాల్గొన్నారు.



# మహిళలు ఆరోగ్యంగా ఉండాలంటే..?

**విశ్వం వాయిస్ న్యూస్ :** మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబంతోపాటు, సమాజం కూడా బాగుంటుంది. కుటుంబంలో ఎంతో కీలకపాత్ర వహించే మహిళలు మాత్రం తమ ఆరోగ్యంపట్ల నిర్లక్ష్యం వహిస్తారు. దీంతో చిన్న వయసులోనే పలు అనారోగ్య సమస్యల్ని ఎదుర్కొంటారు. మహిళల ఆరోగ్యంపై వైద్యులు చెప్పే సలహాలేంటో తెలుసుకుందామా..?!

%--% బిడ్డకు మరో బిడ్డకు మధ్య గ్యాప్ లేకుండా వెంటవెంటనే ప్రసవాల వల్ల మహిళలు శారీరక, మానసిక సమస్యల్ని ఎదుర్కొంటారు. ముఖ్యంగా గర్భాశయం దెబ్బతినే అవకాశం ఎక్కువగా ఉంటుంది. బిడ్డకు బిడ్డకు మధ్య గ్యాప్ కచ్చితంగా ఉండాలి. లేకపోతే మహిళలు అధిక రక్తస్రావాల వల్ల చాలా బలహీనులవుతారని వైద్యులు అంటున్నారు. అందుకే మహిళలు గర్భాధారణ సమయంలో పోషకాహారం తీసుకోవాలి. ప్రసవానంతరం కూడా వైద్యుల్ని సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలి. గర్భధారణ సమయంలోనూ, ప్రసవానంతరం కూడా కుటుంబ సభ్యులు ఆమె ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టాలి. ఆమెకు అన్నివిధాలుగా కుటుంబ సభ్యులు సహకరించాలి అని వైద్యులు సూచిస్తున్నారు.

మహిళలు భర్త, పిల్లల ఆరోగ్యం పట్ల ఎక్కువ శ్రద్ధపెడతారు కానీ.. తన ఆరోగ్యం గురించి ఏమాత్రం పట్టించుకోరు. దీంతో రోగనిరోధక శక్తి తగ్గి తరచూ అనారోగ్యంపాలవుతారు. అందుకే రోగని రోధకశక్తి పెంచేటటువంటి ఆహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలి.

మహిళలు మంచి ఆహారం తీసుకోవడం వల్ల రుతుక్రమ సమస్యలను ఎదుర్కొగలుగుతారు. లేకపోతే మానసిక కుంగుబాటుకు గుర్యే ప్రమాదమముందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

ఆడవాళ్లు రోజూ ఇంటెడు చాకిరీ చేసేటప్పటికీ అలసిపోవడం ఖాయం. కేవలం ఈ కారణాల వల్లే ఆడవాళ్లు శారీరక వ్యాయామాలకు దూరమవుతారు. శారీరక వ్యాయామాలు చేయకపోవడం వల్లే హార్మోన్ల సమస్యలు, అధిక బరువు సమస్యల్ని ఎదుర్కొంటారు. ఈ సమస్యల్ని అధిగమించాలంటే వ్యాయామం తప్పనిసరి అని వైద్యులు చెబుతున్నారు.

# బిజెపితో టిడిపి, జనసేన పొత్తు రాష్ట్రానికి అంధకారమే

## గ్యాస్ ధర తగ్గింపు కంటితుడుపు చర్య : వి శ్రీనివాసరావు - సిపిఎం మహిళా ప్రణాళిక ఆవిష్కరణ




**విశ్వం వాయిస్ న్యూస్ :** బిజెపితో టిడిపి, జనసేన పొత్తు రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టి వేయడమేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల అభ్యున్నతికి తీసుకోవాల్సిన అంశాలపై ప్రణాళికను విడుదల చేశారు. ఈ ప్రణాళిక కేవలం మహిళలకే కాకుండా మానవజాతికి ఉపయోగపడు తుందన్నారు. మహిళల హక్కులు కాపాడడం, వారికి రక్షణ కల్పించడం, మహిళా ఉద్యమాల్లో పురుషులు కూడా అండగా నిలవడం ద్వారా సామాజిక అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో మహిళల అభ్యున్నతికి రాజకీయ పార్టీలు తగిన ప్రాధాన్యత ఇస్తూ ప్రణాళికలు రూపొందించాలని కోరారు. రాష్ట్రానికి అన్ని విధాల ద్రోహం చేసిన బిజెపితో పొత్తు పెట్టుకోవడం ద్వారా ప్రజలకు ఎలా న్యాయం చేస్తారని టిడిపి, జనసేన పార్టీలను ప్రశ్నించారు. విభజన చట్టంలో హామీలను పదేళ్లగా అమలు చేయకుండా రాష్ట్రానికి బిజెపి అన్యాయం చేసిందన్నారు. అటువంటి పార్టీతో ఇప్పటివరకు వైసిపి లోపాయికారి ఒప్పందం చేసుకొని విభజన చట్టం హామీలను పట్టించుకోలేదని విమర్శించారు. ఇప్పుడు బిజెపితో టిడిపి, జనసేన పొత్తు పెట్టుకోవడమంటే విభజన చట్టానికి తీవ్ర అన్యాయం చేసినట్టేనని అన్నారు. పదేళ్లపాటు గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి మహిళా దినోత్సవం పేరుతో రూ.100 తగ్గించడం కంటితుడుపు చర్యని పేర్కొన్నారు. దేశంలో గ్యాస్ సిలిండర్‌ను కేవలం రూ.400కు విక్రయించవచ్చని తెలిపారు. అయినా, అధిక ధరకు విక్రయిస్తున్నారని తెలిపారు. ఎన్నికల్లో లబ్ధి పొందే ప్రయత్నంలో భాగంగా తాత్కాలికంగా రూ.100 ధర తగ్గించారన్నారు. నరేంద్ర మోడీ 2014 ఎన్నికల్లో అభివృద్ధి గురించి మాట్లాడారని, 2019లో ఉగ్రవాదాన్ని బూచిగా చూపారని, 2024లో అయోధ్య రామాలయం గురించి ఎక్కువగా మాట్లాడుతూ ప్రజలను మతం పేరుతో విడగొట్టే రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. దేశంలో నల్లధనాన్ని బయటకు తీసుకొచ్చి ప్రజలకు పంచి పెడతానన్న మోడీ తన హామీని ఇంతవరకు నిలుపుకోలేదని గుర్తు చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు గణనీయంగా పెరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. 2017-18 నుంచి 2022-23 వరకూ రూ.12,008 కోట్ల ఎన్నికల బాండ్లలో అత్యధిక శాతం బిజెపికి అందాయని తెలిపారు. ఎన్నికల బాండ్ల వివరాలు ఇచ్చేందుకు జూన్ 30 వరకూ గడువు కావాలని సుప్రీంకోర్టుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా కేంద్ర ప్రభుత్వం చెప్పించడం విడ్డూరంగా ఉందన్నారు. వివరాలన్నీ ఒక రోజులో ఇవ్వచ్చని తెలిపారు. ఎన్నికల బాండ్ల రూపంలో కార్పొరేట్ సంస్థల నుంచి అక్రమంగా విరాళాలు పొందిన బిజెపి నిజాయితీ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. బిజెపి పాలనలో మనుధర్మం అమలుకు ప్రాధాన్యం ఇస్తోందని విమర్శించారు. గత పదేళ్లలో దేశంలో మహిళలపై అత్యాచారాలు పెరిగాయని తెలిపారు. మహిళల అణచివేతను చట్టబద్ధం చేస్తున్నారని విమర్శించారు. కంటితుడుపుగా మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్లో ఆమోదించారని, బిల్లు ఆమోదించినా ప్రస్తుత ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలు కావడం లేదని తెలిపారు. రాష్ట్రంలో దిశా చట్టం ఎక్కడా అమలు కావడం లేదన్నారు. ఈ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించకపోయినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు, జిల్లా కమిటీ సభ్యులు బి కోటేశ్వరి, ఎల్ అరుణ, సుధాకిరణ్ పాల్గొన్నారు.

**మహిళా ప్రణాళికలోని అంశాలు**

సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి దిశ చట్టానికి చట్టబద్ధత కల్పించాలి. పోలీస్ స్టేషన్‌లు మహిళా మిత్రలుగా ఉండాలి. అందుకు అవసరమైన మార్పులు చేయాలి. మహిళా పౌర హక్కులను గౌరవిస్తూ ప్రత్యేక చట్టం చేయాలి మద్య నియంత్రణ, మత్తు మందుల నివారణ, మహిళలపై హింస నివారణకు చర్యలు తీసుకోవాలి ఉపాధి కల్పనకు పని విధానాలు రూపొందించాలి పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి పనులు కల్పిస్తూ చట్టం చేయాలి. కోటి మందికిపైగా ఉన్న డ్వాక్రా మహిళల రుణాలపై జీరో వడ్డీ అమలు చేయాలి. ఉత్పత్తికి అవసరమైన శిక్షణ ఇవ్వాలి. మార్కెటింగ్ గ్యారెంటీ కల్పించాలి. పొదుపు సొమ్ముతో అంతర్గత రుణాలు ఇచ్చే విధంగా, అవినీతి నిర్మూలించే విధంగా చర్యలు ఉండాలి. ధరలు పెరగకుండా చౌక ధరల దుకాణాలలో నిత్యావసరాలు తక్కువ ధరకు సరఫరా చేయాలి. శ్రామిక మహిళలకు ధరల పెరుగుదలకు అనుగుణంగా జీతాలు పెంచాలి. శ్రామిక మహిళాలకు గుర్తింపు కార్డులిచ్చి మెటర్నటీ సదుపాయాలతో సహా సంక్షేమ చర్యలు చేపట్టాలి

# 39 మందితో కాంగ్రెస్ తొలి జాబితా

## వాయనాడ్ నుంచి రాహుల్‌గాంధీ పోటీ



**విశ్వం వాయిస్ న్యూస్ :** లోక్‌సభ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ శుక్రవారం తొలి జాబితాను విడుదల చేసింది. 39 మంది అభ్యర్థులతో కూడిన ఈ జాబితాను పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ కోశాధికారి అజయ్ మాకెన్‌తో కలిసి ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ విడుదల చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ మరోమారు వాయనాడ్ నుంచి పోటీ చేయనున్నారు. రాజ్‌నందగావ్ నుంచి ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భుపేశ్ బఘెల్, అలప్పుజ నుంచి కెసి వేణుగోపాల్, తిరువనంతపురం నుంచి శశిధరూర్ పోటీ చేయనున్నారు. ఈ సమావేశంలో వేణుగోపాల్ మాట్లాడుతూ తొలి జాబితాలో ఉన్న 39 మందిలో 15 మంది జనరల్.. 24 మంది ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి, మైనార్టీ అభ్యర్థులని అన్నారు. 12 మంది అభ్యర్థులు 50 ఏళ్లు లోపువారని చెప్పారు. ఎనిమిది మంది అభ్యర్థులు 50 నుంచి 60 ఏళ్ల మధ్యవారని తెలిపారు. మిగిలిన 19 మంది 61 ఏళ్లు పైబడినవారని చెప్పారు. తమ లక్ష్యం ఎక్కువ సీట్లను గెలుచుకుని బిజెపి ఫాసిస్ట్ ప్రభుత్వాన్ని గద్దె దింపడమేనన్నారు.

**తెలంగాణ 4 స్థానాలకు ఖరారు**

తెలంగాణలో మొత్తం 17 లోక్‌సభ స్థానాలు ఉండగా ఇందులో 4 స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులను ఖరారు చేసింది. జహీరాబాద్ నుంచి సురేశ్ కుమార్ షేట్కర్, నల్గండ నుంచి కుందూరు రఘువీర్‌రెడ్డి, మహబూబ్‌నగర్ నుంచి చల్లా వంశీచందర్‌రెడ్డి, మహబూబాబాద్ నుంచి బలరాం నాయక్‌లను అభ్యర్థులుగా

# రుతుక్రమంపై కోవిడ్ ప్రభావం



**విశ్వం వాయిస్ న్యూస్ :** కోవిడ్ మనకు ఎన్నో పాఠాలు నేర్పింది. గుణపాఠాలూ చెప్పింది. రుతుక్రమం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపిందని ఎన్నో అధ్యయనాలు వెలుగుచూశాయి. తాజాగా మరో పరిశోధన కూడా ఆ విషయాన్ని మరోసారి రుజువుచేసింది. జిందాల్ గ్లోబల్ బిజినెస్ స్కూల్, ఓపీ జిందాల్ గ్లోబల్ యూనివర్శిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కరణ్ బాబర్ లింగ ఆధారిత విద్య, ఆరోగ్యంపై చేసిన తాజా పరిశోధనలో ఎన్నో అంశాలు వెలుగుచూశాయి.

కోవిడ్ సమయంలో అత్యంత ప్రభావవంత ప్రాంతాలు, స్వల్ప ప్రభావంత ప్రాంతాలుగా విభజించి లాక్‌డౌన్ విధించారు. అత్యవసరాల సరఫరాపై ప్రభుత్వాలు, స్వచ్ఛందసంస్థలు శక్తివంచన లేకుండా కృషి చేసినా సామాన్యులు ఎంతోమంది ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా నిత్యవసరాల జాబితాలో లభించని శానిటర్ల ప్యాడ్ల కొరత వల్ల దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు గురయ్యారు. ఇదే ఇప్పుడు పెను ప్రమాదానికి దారి తీసింది. తాజా సర్వేలో కోవిడ్ సమయంలో లోపించిన రుతుక్రమ ఆరోగ్య ప్రభావం ఇప్పటికీ వెంటాడుతూనే ఉందని తేలింది.కఠిన లాక్‌డౌన్ నిబంధనలు అమలులో ఉన్న ప్రాంతాల్లో, స్వల్ప నిబంధనలు ఉన్న ప్రాంతాలతో పోల్చిచూసినప్పుడు రుతుక్రమంలో ఉన్న బాలికల్లో కఠిన నిబంధనలు ఉన్న చోట 53 శాతం మందికి శానిటరీ ప్యాడ్లు అందలేదు. దీంతో 2020 కోవిడ్ సమయంలో ఆ ప్రాంతాల్లో శానిటరీ ప్యాడ్ల వినియోగం 16 శాతానికి పడిపోయింది. గ్రామీణ జిల్లాల్లో ఈ నిష్పత్తి మరింత దిగజారి 25 శాతానికి చేరుకుంది. 'లాక్‌డౌన్ సమయంలో శానిటరీ ప్యాడ్ల లభ్యత చాలా కష్టమైంది. మార్కెట్లోని దుకాణాలు మూసివేయబడ్డాయి. దీంతో మాకు వేరే మార్గం కనిపించలేదు' అని నాటి పరిస్థితిని గుర్తుచేసుకుంది తూర్పు బీహార్ ప్రాంత హార్దియా గ్రామ నివాసి 19 ఏళ్ల యువతి. ఈ అనుభవం ఆమెది మాత్రమే కాదు.. ఎంతోమంది ఆ సమయంలో ఇబ్బందులు పడ్డారు. 'మా గ్రామంలో శానిటరీ ప్యాడ్లను పంపిణీ చేయాలని నేను, నా స్నేహితులు ఎంతో ప్రయత్నించాం. కానీ అవి సాధారణ రోజుల్లో కంటే ఎక్కువ ధరకు విక్రయించారు' అని ఆమె చెబుతోంది. 'డిస్పోజబుల్ ప్యాడ్లను బ్లాక్ మార్కెట్‌లో అమ్మారు. నేను రెట్టింపు ధర ఇచ్చి కొనుగోలు చేయాల్సి వచ్చింది' అని తన అనుభవాన్ని చెప్పింది 27 ఏళ్ల మరో యువతి.


మన దేశంలో అనాదిగా రుతుక్రమం చుట్టూ ఎన్నో అపోహలు ఉన్నాయి. రుతుక్రమ పరిశుభ్రత, ఆరోగ్యంపై చాలా మందికి అవగాహన లేదు. రుతుక్రమంలో ఉండడం పవిత్రకు భంగం కలిగించడమన్న ధోరణి సమాజంలో పాతుకుపోయింది. ఈ అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని దేశంలో 2011 నుండి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చారు. పాఠశాలల్లో శానిటరీ ప్యాడ్ల పంపిణీ చేశారు. అయితే కోవిడ్ సమయంలో మళ్లీ పరిస్థితులు మొదటికి వచ్చాయి. ముఖ్యంగా రుతుక్రమ ఆరోగ్యం తీవ్రంగా ప్రభావితమైంది. మార్కెట్లో ఉత్పత్తులు లభించక, పాత పద్ధతులనే చాలామంది అనుసరించారు. ఈ ప్రభావం వారి జననేంద్రియ ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేసింది. లాక్‌డౌన్ తరువాత ఈ సమస్యలతో ఆస్పత్రులకు వచ్చేవారి సంఖ్య పెరిగిందని పరిశోధనలో తేలింది. కోవిడ్ సమయంలో వనరులన్నీ వైరస్ వ్యాప్తి నిరోధ అంశాల వైపే మళ్లించారు. శానిటరీ ప్యాడ్లను పూర్తిగా విస్మరించారు. ఆ ప్రభావం నేటికీ కొనసాగుతోందని పరిశోధన స్పష్టం చేసింది. ఒత్తిడి, దీర్ఘకాలిక సమస్యలు వేధిస్తున్న ఎందరో కోవిడ్ సమయంలో రుతుక్రమంలో సరైన వసతులు లభించకపోవడం వల్లనే అని

# మీరు రోజూ తగినంత నిద్రపోవడం లేదా? అనారోగ్య సమస్యలెన్నో!

**విశ్వం వాయిస్ న్యూస్ :** మీరు రోజూ తగినంత నిద్రపోవడం లేదా? అయితే అనారోగ్య సమస్యలకు గురయ్యే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మీరు రోజూ పోషకాహారం తీసుకోవడం వల్ల శరీరానికి తగినంత శక్తి వస్తుంది. ఆహారం సరిగ్గా తీసుకోకపోతే కచ్చితంగా మరిన్ని అనారోగ్య సమస్యలు వస్తాయి.

నిద్ర సరిగ్గా లేకపోతే మధుమేహం, ఊబకాయ సమస్యలకు గురవుతారని వైద్యులు చెబుతున్నారు. తగినంత నిద్ర లేకపోతే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి.

నిద్ర లేకపోవడం వల్ల.. అధికంగా తింటారు. అందుకే ఊబకాయానికి గురయ్యే ప్రమాదం ఉందని వైద్యులు సూచిస్తున్నారు. అందుకే మీరు తగినంత ఆహారం తీసుకోవడంతోపాటు, కంటినిండా నిద్రపోతే అనారోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం తప్పుతుందని వైద్యులు సూచిస్తున్నారు.





# మహిళా వ్యాయామశాల ప్రారంభం

**విశ్వం వాయిస్ న్యూస్ : చీరాల :** స్థానిక ఎన్ఆర్ అండ్‌పిఎం ఉన్నత ఆవరణంలో రూ.20లక్షలతో నూతనంగా నిర్మించిన మహిళా వ్యాయామ శాల భవనంను ఎంఎల్‌ఎ కరణం బలరామ కృష్ణ మూర్తి, వైసిపి ఇంచార్జీ కరణం వెంకటేష్ ఆయన సతీమణి కరణం గీత శుక్రవారం ప్రారంభించారు. మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని మెప్మా ఆర్‌పిలను అభినందించారు. కార్యక్రమంలో చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, వైసిపి పట్టణ అధ్యక్షులు కొంద్రు బాబ్జి, అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లి వైష్ణవి, మునిసిపల్ డిఇ ఐసయ్య, ఎఇ కట్టా రవి, వైసిపి మహిళ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మల్లెల లలితరాజశేఖర్, కౌన్సిలర్ గోలి స్వాతి, చుక్కా నాగలక్ష్మీ, కో ఆప్షన్ సభ్యులు షేక్ ఫాతిమా, కోడూరి నాగజ్యోతి, సుకీర్తన, సిఎంఎం సుబ్రమణ్యం, సిఒలు పాల్గొన్నారు.పాల్గొన్నారు. చీరాల : ఘంటసాల చైతన్య ఆధ్వర్యంలో స్థానిక విజిల్ పేటలోని కెఎంపిఏ పాఠశాలలో మహిళా దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. హెచ్ఎం కెజె సుశీల అధ్యక్షత వహించారు. ఘంటసాల చైతన్య వేదిక మహిళా కార్యదర్శి ఎ కళ్యాణి, కోట వెంకటేశ్వరరెడ్డి, కె సాంబశివరావు, ఎ ఝాన్సీ రాణి, ఎస్ శీలమ్మ, ఎస్‌కె నూర్జహాన్, పి మధురవాణి, కె యశోద, కె ప్రసన్న, ఎ



# ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచే నాయకుడిని ఎన్నుకుందాం

## 'మీ ఓటు మీ భవిష్యత్తు' కార్యక్రమంలో భువనేశ్వరి

**విశ్వం వాయిస్ న్యూస్ : పత్తికొండ కర్నూలు జిల్లా :** ఉద్యోగ అవకాశాలు సృష్టించి, ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచే ఒక మంచి నాయకుడిని ఎన్నుకోవడం మనందరి బాధ్యతని నారా భువనేశ్వరి అన్నారు. కర్నూలు జిల్లా పత్తికొండ గోపాలప్లాజాలో మీ ఓటు మీ భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా తొలిసారి ఓటు హక్కు వినియోగించుకునే యువతతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా 'కలలకు రెక్కలు' పథకం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ పథకం కింద ప్రొఫెషనల్ కోర్సులు నేర్చుకునే విద్యార్థినులకు ప్రభుత్వ గ్యారెంటీతో బ్యాంకు రుణాలు, బ్యాంకు నుంచి పొందే రుణాలకు వడ్డీ పూర్తిగా ప్రభుత్వమే చెల్లించేలా కొత్త కార్యక్రమాన్ని భువనేశ్వరి ప్రకటించారు. టిడిపి-జనసేన అధికారంలోకి వచ్చిన తరువాత కలలకు రెక్కలు కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. వచ్చే ఎన్నికలు మంచికి చెడుకు మధ్య జరిగే యుద్ధమని అన్నారు. 2019లో జరిగిన ఎన్నికల్లో పారదర్శకత లేని, అభివృద్ధి, సంక్షేమం ఇవ్వని నేతలను ప్రజలు ఎన్నుకున్నారన్నారు.

# నిరాశా నిస్పృహల్లో కొట్టుమిట్టాడుతున్న యువతరం



**విశ్వం వాయిస్ న్యూస్ :** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో గత సంవత్సరం డిసెంబరులో నిర్వహించిన యూగవ్-మింట్-సీపీఆర్ మిల్లెనియల్ సర్వే యువతలో నెలకొన్న నిరాశా నిస్పృహలకు అద్దం పట్టింది. రాబోయే ఐదు సంవత్సరాల్లో యువతకు మెరుగైన ఉద్యోగాలు లభిస్తాయని 43% మంది ఆశాభావంతో ఉండగా 57% మంది మాత్రం తమకు ఆలాంటి నమ్మకం ఏమీ లేదని పెదవి విరిచారు. దేశంలో మతపరమైన సంబంధాలు మెరుగుపడతాయని 31% మంది మాత్రమే అభిప్రాయపడ్డారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేస్తామని 79% మంది గట్టిగా చెప్పడం మంచి సంకేతంగా భావించవచ్చు. ముఖ్యంగా 1996 తర్వాత జన్మించిన వారు ఓటు వేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ వయసు వారిలో 75% మంది తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకుంటామని చెప్పారు. 1981కి ముందు జన్మించిన వారిలో ఈ శాతం 85గా ఉండడం గమనార్హం. దేశం ఎదుర్కొంటున్న కీలక సమస్యలకు రాబోయే ఐదు సంవత్సరాల్లో పరిష్కారం లభిస్తుందన్న విశ్వాసం తమకు లేదని ప్రజలు తేల్చి చెప్పారు. 'దేశంలో రాబోయే ఐదేండ్లలో హిందూ, ముస్లింల మధ్య మత సంబంధాలు మెరుగుపడతాయని 31% కంటే ఎక్కువ మంది భావించడం లేదు. సంబంధాలు మెరుగుపడతాయని అనుకుంటున్న వారిలో హిందువులు 31% మంది ఉండగా ముస్లింలు 42% మంది ఉండడం గమనార్హం. పేదరికం తగ్గుతుందని కేవలం 38% మంది మాత్రమే నమ్ముతున్నారు. రాబోయే ఎన్నికల్లో ఎవరు గెలిచినప్పటికీ 2029 నాటికి యువతకు మెరుగైన ఉద్యోగాలు లభిస్తాయని 43% మంది చెబుతుంటే 57% మంది అలాంటి ఆశలేవీ లేవని అంటున్నారు. ప్రపంచంలోని మూడు అతి పెద్ద ఆర్థిక వ్యవస్థల జాబితాలో భారత్ చేరుతుందని 48% మంది భావిస్తున్నారు' అని సర్వే తెలిపింది. దేశం ఎదుర్కొంటున్న మూడు అతి పెద్ద సమస్యల్లో నిరుద్యోగం ఒకటని 49% మంది అభిప్రాయపడ్డారు. తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లో అయితే 54% మంది ఇదే అభిప్రాయంతో ఉన్నారు. 40% మందికి ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం ప్రధాన సమస్యలుగా కన్పించాయి. అవినీతి, మహిళల భద్రత సమస్యలను 34% మంది ప్రస్తావించారు. దేశంలోని 200 నగరాలు, పట్టణాలకు చెందిన 12,544 మంది ఈ సర్వేలో పాల్గొన్నారు. వారిలో 84% మంది 21 శతాబ్దం ప్రారంభం నాటికి యుక్త వయసుకు చేరుకున్న వారే.

# ఎడిటర్ వాయిస్

## ఉన్నత విద్య అందని ద్రాక్షే!

**కళాశాలలకు దూరమవుతున్న ముస్లిం మైనారిటీలు**

**సామాజిక, ఆర్థిక పరిస్థితులే కారణం**

**కానరాని ప్రభుత్వ మద్దతు**

**ఉత్తరాదిలో కంటే దక్షిణాదిలోనే బెటర్**




ముస్లిం మైనారిటీలు క్రమేపీ ఉన్నత విద్యకు దూరమైపోతున్నారు. ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, బీహార్‌లో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఈ రాష్ట్రాల్లో ముస్లిం జనాభా గణనీయంగా ఉన్నప్పటికీ ఉన్నత విద్యా సంస్థల్లో చేరుతున్న వారి సంఖ్య బాగా తక్కువగా ఉంటోంది. 'భారత్‌లో ముస్లింల విద్య' అనే అంశంపై జరిపిన ఓ అధ్యయనం ఈ విషయాన్ని బయటపెట్టింది. 2020-21, 2021-22లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు.

### దక్షిణాది రాష్ట్రాల్లో

2016-17లో దక్షిణాది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 17,39,218 మంది ముస్లిం విద్యార్థులు కళాశాలల్లో ప్రవేశం పొందారు. వీరి సంఖ్య 2019-20 నాటికి 21,00,860కి పెరిగింది. అయితే ఆ తర్వాతి సంవత్సరం ఈ సంఖ్య 8.53% తగ్గింది. అంటే 1,79,147 మంది ముస్లిం విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యారన్న మాట. 18-23 సంవత్సరాల మధ్య వయసున్న ముస్లిం విద్యార్థుల స్థూల నమోదు నిష్పత్తి (జీఈఆర్) జాతీయ సగటు 8.41%. వీరిలో పురుషుల (8.44%) కంటే మహిళలే (9.43%) ఎక్కువగా ఉన్నారు. దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కేరళ, కర్నాటక, తమిళనాడు, తెలంగాణలోనూ, కేంద్ర పాలిత ప్రాంతాలలోనూ ముస్లిం విద్యార్థుల జీఈఆర్ అధికంగా ఉంది. ఇందులో తెలంగాణ 34% జీఈఆర్‌తో అగ్రస్థానంలో ఉండగా 28% జీఈఆర్‌తో తమిళనాడు రెండో స్థానంలో నిలిచింది. అక్షరాస్యతకు నిలయమైన కేరళలో 20% ముస్లిం విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. కర్నాటక 15.78% జీఈఆర్‌తో నాలుగో స్థానంలో ఉంది. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కేవలం 10% ముస్లిం విద్యార్థులు మాత్రమే కళాశాలలకు వెళుతున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఈ రాష్ట్రంలో 9.56% మంది ముస్లిం జనాభా ఉంది. దక్షిణాదిలోని కేంద్ర పాలిత ప్రాంతాల విషయానికి వస్తే పాండిచ్చేరిలో 25% మంది ముస్లిం విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. లక్షదీవుల జనాభాలో 96% మంది ముస్లింలే అయినప్పటికీ అక్కడ 4% మంది మాత్రమే కళాశాలలకు వెళుతున్నారు.

### ఉత్తరాదిలో

ఉత్తరాదిలోని హిందీ ప్రాంతాలైన ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, జార?ండ్, హిమాచల్‌ప్రదేశ్, హర్యానా, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, ఉత్తరాఖండ్, ఢిల్లీలో సగటున సుమారు 7% మంది ముస్లిం విద్యార్థులు మాత్రమే ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే ఇది 12 శాతం పాయింట్లు తక్కువ. జార?ండ్ (15%), ఉత్తరాఖండ్ (12.48%) రాష్ట్రాలలో మాత్రమే ముస్లిం విద్యార్థులు రెండంకెల సంఖ్యలో కళాశాలలకు వెళుతున్నారు. యూసీసీని అమలు చేస్తున్న తొలి రాష్ట్రం ఉత్తరాఖండ్‌లో 13%కి పైగా ముస్లిం మహిళా విద్యార్థులు కాలేజీలలో ప్రవేశం పొందారు. హిందీ రాష్ట్రాలన్నింటిలోనూ ఇదే అధికం. ఢిల్లీలో 7.09%, ఛత్తీస్‌గఢ్‌లో 7%, మధ్యప్రదేశ్‌లో 6.57%, బీహార్‌లో 6.13%, ఉత్తరప్రదేశ్‌లో 5.43%, రాజస్థాన్‌లో 5.08%, హర్యానాలో 4.49% ముస్లిం విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు.

### సామాజిక, ఆర్థిక సూచికల్లో వ్యత్యాసాలే కారణం

దక్షిణాది, ఉత్తరాది రాష్ట్రాల విద్యార్థుల సామాజిక, ఆర్థిక సూచికల్లో వ్యత్యాసాలు ఉన్నాయని మౌలానా ఆజాద్ నేషనల్ ముస్లిం యూనివర్సిటీ (మనూ) ప్రొఫెసర్ కేఎం జియాయుద్దీన్ చెప్పారు. తలసరి ఆదాయంలో దక్షిణాది రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయని తెలిపారు. చాలా కాలం క్రితమే కర్నాటకలో రిజర్వేషన్ విధానం అమలులోకి వచ్చిందని, ఈ విధానం కారణంగా అట్టడుగు వర్గాలు, వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థుల ప్రవేశాలు పెరిగాయని వివరించారు. ఈ రాష్ట్రాలలో పాఠశాలలు, కళాశాలల సంఖ్య కూడా ఎక్కువేనని అన్నారు. విద్యా నాణ్యత, పర్యవేక్షణ సైతం మెరుగ్గానే ఉందని చెప్పారు. దక్షిణాది రాష్ట్రాలలో మైనారిటీల పట్ల వివక్ష లేదని, అక్కడ వారు సురక్షితంగా ఉంటారని ఢిల్లీ జామియా మిలియా ఇస్లామియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఇంతియాజ్ అహ్మద్ తెలిపారు. అక్కడి సమాజాలలో అంతర్గత కూర్పు సమతూకంగా ఉంటుందని అన్నారు. హిందీ ప్రాంతాల్లో ఉన్నత విద్యా సంస్థల్లో ముస్లిం విద్యార్థుల ప్రవేశాలు తక్కువగా ఉండడానికి అక్కడ నెలకొన్న రాజకీయ వాతావరణం కూడా కారణమేనని వివరించారు.

### ఇవీ కారణాలే

కళాశాలల్లో ముస్లిం విద్యార్థుల ప్రవేశాలు తక్కువగా ఉండడానికి మరికొన్ని కారణాలు కన్పిస్తున్నాయి. వారికి బ్యాంకుల నుండి మద్దతు తక్కువగా ఉంటుంది. రుణాలు లభించవు. ఆదాయాలు తక్కువగా ఉండడం, ఆస్తులు లేకపోవడం, మనుగడ కోసం తాపత్రయ పడాల్సి రావడం వల్ల ఉన్నత విద్యలో ప్రవేశాలు తగ్గిపోతున్నాయి. ప్రభుత్వాలు ముస్లిం మైనారిటీల కోసం పథకాలనైతే ఆర్భాటంగా ప్రకటిస్తాయి కానీ వాటి అమలుపై దృష్టి సారించడం లేదు. ప్రైవేటు విద్యా సంస్థల్లో తమ పిల్లల్ని చేర్చే ఆర్థిక స్తోమత మైనారిటీలకు లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ కళాశాలల్లో ప్రవేశం లభించకపోతే చదువుకు స్వస్తి చెప్పాల్సిందే.

ఆంధ్రప్రదేశ్‌లో సెకండరీ విద్య తర్వాత ముస్లిం విద్యార్థుల్లో ఎక్కువ మంది చదువుకు గుడ్‌బై చెబుతున్నారు. కర్నాటక, కేరళ రాష్ట్రాలు ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. బీహార్, జార?ండ్‌లో 20%కి పైగా డ్రాపవుట్లు నమోదవుతున్నాయి. రాజస్థాన్, హర్యానా, యూపీలో కూడా పరిస్థితి దాదాపు అలాగే ఉంది. పులి మీద పుట్రలా 2022-23 నుండి మౌలానా ఆజాద్ నేషనల్ ఫెలోషిప్‌ను రద్దు చేయాలని మోడీ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో మైనార్టీలను వేధిస్తున్న పాలకులను ఓడించి ప్రగతిశీల శక్తులను గెలిపించాలని విద్యావేత్తలు కోరుతున్నారు. అలాగే ఆర్థికంగా వెనుకబడిన ముస్లిం విద్యార్థులను ఆదుకునేందుకు ప్రభుత్వాలు మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉన్నదని కోరుతున్నారు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# ఎండల వేళ.. జాగ్రత్త ఇలా..



**విశ్వం వాయిస్ న్యూస్ :** వేసవి ప్రారంభంలోనే ఎండలు భయపెడుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచే ఉష్ణోగ్రతల ఉధృతి పెరుగుతోంది. ఎండలు ఎంత తీవ్రంగా ఉన్నా రోజువారీ పనులు చక్కబెట్టుకోవటం తప్పదు. కాబట్టి, వేడి నుంచి రక్షణ, ఉపశమనం పొందటానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల మధ్యలో సాధ్యమైనంతవరకు ఎండలో తిరగకుండా ఉండటమే మంచిదని నిపుణుల సూచన. ఒక వేళ తప్పనిసరై వెళితే చేతిలో గొడుగు లేదా తలకు టోపీ ధరించాలి. దిన చర్యల్లో కొన్ని మార్పులు చేసుకోవటం ద్వారా వేసవి సమస్యల నుంచి కొంతవరకైనా దూరంగా ఉండొచ్చునని నిపుణులు సూచిస్తున్నారు.

**ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి :** ఎండలకు శరీరం డీ హైడ్రేషన్‌ను గురవుతుంది. తద్వారా శరీరానికి ఎక్కువ ద్రవాలు అవసరం. తరచూ మజ్జిగ, లస్సీ, మిల్క్ షేక్ మొదలైన పానీయాలను తీసుకుంటే కొంత ఉపశమనం పొందొచ్చు. ఉప్పు, చక్కెర కలిపిన ద్రావణాన్ని కూడా తాగొచ్చు. ఇది శరీరంలో నీటి లోపాన్ని తొలగించటానికి సహాయపడే ఎలక్ట్రోలైట్‌గా పనిచేస్తుంది. పుచ్చకాయలు, కొబ్బరి బోండాలు, దోస తరచూ తీసుకుంటే వాటిల్లోని నీరు, పోషకాలతోపాటు ఎలక్ట్రొరైట్స్ కూడా శరీరానికి అందుతాయి. పండ్లు నేరుగాగానీ, రసాల రూపంలో గానీ తీసుకుంటే శరీర ఉష్ణోగ్రత నియంత్రణలో ఉంటుంది. సాఫ్ట్‌డ్రింక్స్ తీసుకోవటం వల్ల అందులోని సోడియం, పంచదార వల్ల దాహర మరింత పెరుగుతుందేకాని తగ్గదు. పైగా వాటిలో ఇతరత్రా పోషకాలు ఉండవు. ఎండు ద్రాక్ష, కర్జూరం నాన బెట్టిన నీళ్లను తాగినా మంచిదే!

**పులుపు పదార్థాలతో మేలు :** విటమిన్ సి పుష్కలంగా ఉండే ఆహార పదార్థాలను ఈ కాలంలో తీసుకుంటే మంచిది. ఇవి శరీరాన్ని చల్లగా ఉంచటానికి దోహదపడతాయి. అధిక మొత్తంలో యాంటీ ఆక్సిడెంట్లు వీటిలో ఉంటాయి. తద్వారా సూర్యుని కఠినమైన కిరణాల నుంచి శరీరాన్ని రక్షించటానికి దోహద పడతాయి. విటమిన్ సి పుష్కలంగా ఉన్న ఆహారాన్ని తినటం వల్ల చర్మం సూర్య కిరణాలు, వాయు కాలుష్యంతో పోరాడటానికి సహాయపడతాయి.

**తాజా కూరగాయలు :** శరీరంపై సూర్యరశ్మి చెడు ప్రభావాలను నివారించటానికి, ఆకుపచ్చ కూరగాయలు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. పాలకూర, పుదీనాలను తినటం వల్ల కాల్షియం, ఐరన్, పొటాషియం, నీరు ఎక్కువగా శరీరానికి అందుతాయి. కేరట్ వంటి పచ్చి కూరగాయలు తినటం ఎంతో మంచిది. వీటిలో కెరోటినాయిడ్ కంటెంట్ ఉంటుంది. వీటి ద్వారా శరీరంలో విటమిన్ ఎ ఉత్పత్తి అవుతుంది.

**అరటి పండు, పెరుగు తీసుకోవాలి :** వేసవిలో అరటిపండు, పెరుగు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పెరుగులో ప్రోబయోటిక్స్ ఉంటాయి. వీటి వల్ల కడుపు చల్లగా ఉంటుంది. వేసవిలో డయేరియా సమస్యలను తగ్గించటంలో అరటి పండు ఎంతగానే ఉపయోగపడుతుంది. ఇందులోని పీచు జీర్ణ వ్యవస్థను కూడా బలపరుస్తుంది.

**మసాలాలు వద్దు :** ఎండల నుంచి బాహ్య శరీరాన్ని ఎలా కాపాడుకుంటామో అలాగే అంతర్గత శరీరాన్ని కూడా అలాగే కాపాడుకోవటం ముఖ్యం. ఈ కాలంలో చాలా కారంగా, ఘాటుగా ఉండే మసాలాలలతో కూడా ఆహార పదార్థాలు తినకుండా ఉండటమే మేలు. ఇవి శరీర ఉష్ణోగ్రతను పెంచుతాయి. అధిక ప్రొటీన్, చక్కెర ఆహారాలకు దూరంగా ఉండటం మంచిది. పండ్ల రసాలు, కొబ్బరినీరు మొదలైనవి తరచూ తాగటం వల్ల చర్మ సంరక్షణకు కూడా మేలు జరుగుతుంది.

### ఇవీ, పాటించండి!

స్నానం చేసే నీటిలో కొన్ని చుక్కలు వెనిగర్‌ను వేస్తే చెమట వాసన ఉండదు.

నిమ్మరసం ముఖానికి రాసుకుని ఓ అరగంట తర్వాత గోరు వెచ్చని నీటితో కడిగితే ముఖం స్వచ్ఛంగా ఉంటుంది.

ఎండలో తిరిగే సమయంలో జుట్టును గుడ్డతో కవర్ చేయాలి. లేదంటే ఎండ వేడికి వెంట్రుకలు చిట్లిపోయి రంగు మారిపోయే ప్రమాదం ఉంటుంది.

ఎండ కారణంగా జాగ్రత్తలు తీసుకోకపోతే చర్మం నల్లబడటం, దద్దుర్లు రావటం, మృదుత్వం కోల్పోవటం వంటి సమస్యలు ఎదురవుతాయి. కాబట్టి ఒంటిని మొత్తం కప్పిఉండేలా కాటన్ దుస్తులు ధరించాలి.

### కొబ్బరినీళ్లు ఆరోగ్యకరం

కొబ్బరినీళ్ళలో కాల్షియం, ఫాస్ఫరస్, సోడియం, పొటాషియం, మెగ్నీషియం లాంటి ఖనిజ లవణాలు ఉంటాయి. ప్రతిరోజూ గ్లాసు కొబ్బరినీళ్లు తాగితే ఎండలో శరీరం డీ హైడ్రేషన్ కాకుండా కాపాడుకోవచ్చు. కూల్‌డ్రింక్స్ కన్నా కొబ్బరినీళ్లు తాగడం ఆరోగ్యానికి మంచిది.

కొబ్బరి నీళ్లల్లో దాహాన్ని తీర్చే గుణం ఉంది. వీటిలో ఉన్న వంటి ఖనిజ లవణాలు రక్తపోటుని అదుపులో ఉంచుతాయి. ఇందులోని ఎలక్ట్రోలైట్స్ తక్షణ శక్తిని నీరసం పోగొడుతుంది.

తక్కువ కొవ్వులు ఉండే కొబ్బరినీళ్లను రోజూ తీసుకోవడం వల్ల బరువు అదుపులో ఉంటుంది.

గర్భిణులకు కొబ్బరి నీళ్లు ఎంతో మేలు చేస్తాయి. ఇందులో ఉండే విటమిన్ బి9 కడుపులో బిడ్డ ఎదుగుదలకు దోహదపడుతుంది. ఈ సమయంలో వచ్చే జీర్ణ సమస్యలు తగ్గిపోతాయి. కొబ్బరి నీళ్ల లారిక్ యాసిడ్‌ని ఉత్పత్తి చేయడం వల్ల తల్లిపాలు సమృద్ధిగా పడతాయి.

కొబ్బరినీళ్లుఆరోగ్యాన్నే కాదు అందాన్ని పెంచుతాయి. కొబ్బరి నీళ్ళలో ఉండే విటమిన్ బి, విటమిన్ సి వల్ల మొటిమలు, బ్లాక్‌హెడ్స్, చర్మం కందిపోవడం, చర్మ సమస్య ఏదైనా సులువుగా పరిష్కరించుకోవచ్చు.

క్రమం తప్పకుండా కొబ్బరి నీళ్ళను ముఖానికి రాసుకోవడం వల్ల మొటిమల వల్ల వచ్చే మచ్చలు క్రమేనా తగ్గిపోతాయి. చర్మం కూడా తాజాగా, అందంగా మారుతుంది.

ఓ అధ్యయనం ప్రకారం కొబ్బరినీళ్ళలో యాంటీ ఏజింగ్ కారకాలు ఉంటాయి. ఇవి వయసును తగ్గించడంలో సమర్థవంతంగా పనిచేస్తాయి.

# సమాన పనికి సమాన వేతనం ఏది?

**జీతాలలో భారీ వ్యత్యాసాలు**

**యాజమాన్యాలతోచర్చించడంలోనూ సమస్యలే**

**పని ప్రదేశంలో లింగ వివక్ష**

**మహిళా ఉద్యోగులపై క్రిసిల్, డిబిఎస్ సర్వే**



**విశ్వం వాయిస్ న్యూస్ :** సమాన పనికి సమాన వేతనం' అనే సిద్ధాంతం మహిళలకు వర్తించడం లేదు. పురుషులతో సమానంగా వారు విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ జీతాలు మాత్రం తక్కువగానే ఉంటున్నాయి. ఉద్యోగాలు చేస్తున్న మహిళల్లో 23% మంది ఇలా తక్కువ జీతాలతో సరిపెట్టుకుంటు న్నారు. 16% మంది మహిళా ఉద్యోగులు వివక్షను ఎదుర్కొంటున్నారు. రేటింగ్ సంస్థ క్రిసిల్, డీబీఎస్ బ్యాంక్ ఇండియా నిర్వహించిన సర్వే ప్రకారం 69% మహిళా ఉద్యోగులు ప్రధానంగా మెరుగైన జీతాన్ని, కెరీర్‌లో ఉన్నతిని కోరుకుంటున్నారు. స్వయం ఉపాధి పొందుతున్న మహిళల్లో 42% మంది స్వతంత్రతకు, అనుకూలమైన పనిగంటలకు ప్రాధాన్యత ఇస్తున్నారు.

ఆసక్తికరమైన విషయమేమంటే కేంద్ర కార్యాలయాల్లో కాకుండా బ్రాంచీలలో పనిచేయడానికి మహిళా ఉద్యోగులు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వడం లేదు. కేవలం 3 శాతం మంది మాత్రమే బ్రాంచి కార్యాలయాల్లో పనిని కోరుకుంటున్నారు. ఇక స్వయం ఉపాధి పొందుతున్న మహిళల విషయానికి వస్తే సంపదను పెంచుకోవడం, వ్యాపారంలో పురోభివృద్ధి సాధించడంపై ఆసక్తిని కనబరుస్తున్నారు. దేశంలోని పది నగరాల్లో పనిచేస్తున్న 800 మంది మహిళా ఉద్యోగులు, స్వయం ఉపాధి పొందుతున్న వారిని ఇంటర్వ్యూ చేసి ఈ సర్వేను రూపొందించారు.

#### వేతనాలలో తేడాలు

పురుష, మహిళా ఉద్యోగుల మధ్య వేతన వ్యత్యాసం ఎక్కువగానే ఉంది. రూ.10 లక్షల నుంచి రూ.25 లక్షల వరకూ వార్షిక వేతనం తీసుకుంటున్న పురుష, మహిళా ఉద్యోగుల మధ్య వేతన వ్యత్యాసం 18 శాతం ఉంటోంది. అదే రూ.41 లక్షల నుండి రూ.55 లక్షల వరకూ వార్షిక వేతనం తీసుకుంటున్న వారి మధ్య వేతన వ్యత్యాసం 30 శాతంగా ఉంది. పని ప్రదేశంలో కూడా లింగ వివక్ష కన్పిస్తోంది. రూ.41-55 లక్షల మధ్య వార్షిక వేతనం తీసుకుంటున్న మహిళా ఉద్యోగుల్లో 30 శాతం మంది వరకూ తాము లింగ వివక్షను ఎదుర్కొన్నామని తెలిపారు. రూ.10-25 లక్షల వార్షిక వేతనం అందుకుంటున్న మహిళా ఉద్యోగుల్లో మాత్రం 12 శాతం మంది మాత్రమే ఈ రకమైన వివక్షకు గురవుతున్నారు.

#### 'జీతాల' సమస్యలు

మెట్రో నగరాల్లో పనిచేస్తున్న 42 శాతం మహిళా ఉద్యోగులు తమ యాజమాన్యాలతో జీతాల గురించి చర్చించే సమయంలో సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తోంది. అయితే తూర్పు, పశ్చిమ ప్రాంతాల్లో వారి అనుభవాలు భిన్నంగా ఉన్నాయి. కొల్‌కతాలో పనిచేస్తున్న 96 శాతం మహిళా ఉద్యోగులు జీతాలపై చర్చించే సమయంలో ఎలాంటి సమస్యలు ఎదుర్కోవడం లేదు. అహ్మదాబాద్‌లో మాత్రం 33 శాతం మందికి సమస్య ఎదురవుతోంది. చెన్నైలో 77 శాతం మందికి, హైదరాబాద్‌లో 41 శాతం మందికి సవాళ్లు తప్పడం లేదు.

#### ఆరోగ్యానికి ప్రాధాన్యత

ఇక మహిళలకు పని ప్రదేశంలో తగినంత విశ్రాంతిని కల్పించే విధానాలపై పూనేలో 35 శాతం మంది ఉద్యోగులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయంలో జాతీయ సగటు 5 శాతంగా నమోదైంది. మెట్రో నగరాల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు బిజీ షెడ్యూల్ మధ్య కూడా ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. గత సంవత్సరం 66 శాతం మంది మహిళా ఉద్యోగులు సమగ్ర ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.

#### ఖర్చు ఎక్కువే

మహిళా ఉద్యోగుల్లో కేవలం 32% మంది మాత్రమే వారానికి ఒకసారి బయటికి భోజనానికి వెళుతున్నారు. లేదా ఆహారాన్ని ఆర్డర్ చేస్తున్నారు. మహిళా ఉద్యోగుల్లో 24 శాతం మంది రోజుకు నాలుగు గంటలకు పైగా పాటు ఆఫీసు పనికి దూరంగా ఉంటున్నారు.

వివాహిత ఉద్యోగుల్లో 32 శాతం మంది గత సంవత్సరం 3-5 సార్లు విశ్రాంతి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లారు. అవివాహిత మహిళలతో పోలిస్తే ఇది రెట్టింపుగా ఉంది. సర్వేలో పాల్గొన్న మహిళల్లో దాదాపు సగం మంది (47 శాతం) తమ ఆదాయంలో 70 శాతానికి పైగా ఖర్చు చేస్తున్నారు. వీరిలో 39 శాతం మంది విహార యాత్రలు, షాపింగ్ కోసం తమ వద్ద ఉన్న క్రెడిట్ కార్డులను ఉపయోగిస్తున్నారు. ఈ విషయంలో పాన్-ఇండియా సగటు 33 శాతంగా ఉంది.

# ఆకలి కేకలు.. రోజంతా పస్తే..

## దేశంలో 67 లక్షల మంది చిన్నారులకు నో ఫుడ్

### జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే



**విశ్వం వాయిస్ న్యూస్ :** దేశంలో 67 లక్షల మంది చిన్నారులు రోజంతా పస్తులతో కాలక్షేపం చేస్తున్నారు. 24 గంటల పాటు ఆహారం అనేదే లేకుండా కాలం గడుపుతున్నారు. 2019-2021 కాలానికి సంబంధించి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ నిర్వహించిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ఈ చేదు నిజాన్ని బయటపెట్టింది. దేశంలోని చిన్నారుల్లో 19.3 శాతం మంది రోజంతా ఆకలితో అలమటించిపోతున్నారు. గునియా (21.8 శాతం), మాలి (20.5 శాతం) తర్వాత భారతావని మూడో స్థానంలో నిలవడం సిగ్గుచేటే. పశ్చిమాసియా దేశాలైన గునియా, బెనిన్, లైబేరియా, మాలిలో నెలకొన్న పరిస్థితులే మన దేశంలోనూ కన్పిస్తున్నాయని సర్వే తేల్చింది. బంగ్లాదేశ్‌లో 5.6 శాతం, పాకిస్తాన్‌లో 9.2 శాతం, డీఆర్ కాంగోలో 7.4 శాతం, నైజీరియాలో 8.8 శాతం, ఇథియోపియాలో 14.8 శాతం మంది చిన్నారులు రోజంతా ఆకలితో నకనకలాడుతుంటే మన దేశంలో ఆ సంఖ్య మరింత అధికంగా ఉండడం గమనార్హం. చిన్నారులకు ఆహారం లభించకపోవడంతో పాటు తల్లులు తమ పిల్లలకు అవసరమైన పాలను అందించలేకపోవడం దీనికి కారణమేనని బాలల పౌష్టికాహార అంశాలకు సంబంధించిన ఆరోగ్య నిపుణులు అభిప్రాయపడ్డారు. ఆరు నెలల వయసు నుండి 24 నెలల వయసు వరకూ ఉన్న పిల్లల్లో 19.3% మందికి రోజులో 24 గంటలూ పాలు లేదా ఘన ఆహారం లేదా సెమీ ఘన ఆహారం లభించడం లేదు. ప్రపంచంలోని 92 నిరుపేద, పరిమిత ఆదాయం కలిగిన దేశాల్లో పరిశోధకులు సర్వే నిర్వహించారు. ఈ దేశాల్లో రోజంతా ఆహారం లభించని చిన్నారుల్లో 99 శాతం మంది తల్లి పాలు తాగుతున్న వారే. వీరికి ఆహారం లభించకపోయినప్పటికీ కొంతమేర కేలరీలు అందుతున్నాయి. అయితే ఆరు నెలల వయసున్న చిన్నారులకు తల్లి పాలు సరిపోవు. వారికి అవసరమైన పౌష్టికాహారం తల్లి పాల ద్వారా మాత్రమే లభించదు. వారికి తల్లి పాలతో పాటు అదనపు ఆహారం ద్వారా ప్రొటీన్లు, శక్తి, విటమిన్లు, ఖనిజాలు అందించాల్సి ఉంటుంది. రోజంతా ఆహారం లభించని చిన్నారులు దక్షిణాసియాలోనే ఎక్కువగా ఉన్నారని సర్వే తెలిపింది. ఆ ప్రాంతంలో 80 లక్షల మంది రోజంతా పస్తులతో గడుపుతుంటే వారిలో ఒక్క భారతదేశంలోనే 67 లక్షల మంది ఆకలి మంటలతో బాధపడుతున్నారు. 'ఆరు నెలల వయసున్న పిల్లలకు ఆహారాన్ని అందించడం తేలికైన పని కాదు. అందుకు సమయం, శక్తి అవసరం. గ్రామాలు, పట్టణాల్లో ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన మహిళలు ఆదాయం కోసం రోజంతా పని చేయాల్సి వస్తుంది. వారికి తమ పిల్లలకు కావాల్సిన అదనపు ఆహారాన్ని అందించడం సాధ్యం కావడం లేదు' అని పిల్లల వైద్యుడు, ప్రజారోగ్య నిపుణుడు వందన ప్రసాద్ తెలిపారు.

# తొలిరౌండ్‌లోనే ఓడిన సుమిత్ నాగల్

### ఇండియన్ వెల్స్ మాస్టర్స్ టెన్నిస్ టోర్నీ

**విశ్వం వాయిస్ న్యూస్ :** ఇండియన్ వెల్స్ మాస్టర్స్ టెన్నిస్ టోర్నీలో భారత స్టార్ ఆటగాడు సుమిత్ నాగల్ తొలిరౌండ్‌లో ఓటమిపాలయ్యాడు. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 101వ స్థానంలో ఉన్న సుమిత్.. శుక్రవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో వరుససెట్లలోనే కెనడాకు చెందిన ఎం. రోనిక్ చేతిలో ఓడాడు. టాప్‌సీడ్ రఫెల్ నాదల్ టోర్నీ నుంచి నిష్క్రమించడంతో మెయిన్ డ్రాకు అర్హత సాధించిన సుమిత్ తొలిరౌండ్‌లో 6-3, 6-3తేడాతో రోనిచ్ చేతిలో ఓడాడు. రోనిక్ 9 ఏస్‌లను సంధించడంతోపాటు 76శాతం తొలి సర్వీసులను నిలబెట్టు కొన్నాడు. అన్‌సీడెడ్ క్రీడాకారిణునిగా ఈ టోర్నీ బరిలోకి దిగిన నాగల్‌పై రోనిక్ తొలి సెట్‌నుంచే పై చెయ్యి సాధించాడు. తొలి, రెండు సెట్‌లలో రెండు బ్రేక్ పాయింట్లు చేజార్చుకొని సుమిత్ ఓటమిపాలయ్యాడు.



# విశ్వ వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శనివారం 09 మార్చి 2024

www.viswamvoice.com




# పరమేశ్వరుడు అభిషేక ప్రియుడు

-మహా శివరాత్రి సందర్భంగా శ్రీ సారంగధరేశ్వరుడిని అభిషేకించిన ఎంపీ భరత్ దంపతులు..

-రాజమండ్రి నగర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించా..

-రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని సదాశివునికి అభిషేకాలు

**రాజమండ్రి, మార్చి 8:**

ఆ పరమేశ్వరుడు అల్ప సంతోషి అని, కేవలం అభిషేకంతోనే సంతుష్టి చెంది భక్తుల మొర విని కరుణిస్తాడని రాజమండ్రి ఎంపీ, సిటీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ మార్గాని భరత్ రామ్ అన్నారు. శుక్రవారం మహా శివరాత్రి పర్వదిన సందర్భంగా నగరంలోని పలు శివాలయాలలో పార్వతీ పరమేశ్వరులను ఎంపీ భరత్, మోనా దంపతులు దర్శించుకుని, ప్రత్యేక అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. స్థానిక 48వ వార్డు సారంగధర మెట్ట శ్రీ సారంగధరేశ్వర స్వామి ఆలయంలో స్వామి, అమ్మవార్లను ఎంపీ దంపతులు దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన ఎంపీ భరత్, మోనా దంపతులకు దేవస్థాన







కమిటీ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. పండితుల వేద మంత్రాలు, మేళతాళాలతో స్వాగతం లభించింది. ఆలయంలో విఘ్నేశ్వరునికి తొలిపూజ శాస్త్రోక్తంగా నిర్వహించిన పిదప ప్రధాన గర్భాలయంలో కొలువు తీరిన శ్రీ సారంగధరేశ్వరునికి అభిషేకాలు నిర్వహించారు. శ్రీ బాల త్రిపుర సుందరి దేవికి కుంకుమార్చన నిర్వహించి పట్టు వస్త్రాలు, పండ్లు, పూవులను ఎంపీ దంపతులు సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మీడియాతో మాట్లాడుతూ భక్తసులభుడైన పరమేశ్వరుడు లోక కల్యాణార్థం, ప్రాణికోటి హితం కోసం హాలాహలాన్ని సేవించాడని..అందువల్లనే గరళ కంఠుడుగా శివుడు ప్రసిద్ధి గాంచినట్టు శివ పురాణం చెబుతోందన్నారు. లోక హితాన్ని కోరే మహదేవుని అభిషేకించి తరించే పుణ్య దినమే మహా శివరాత్రి అన్నారు. ఈ రోజు భక్తులు పుణ్య స్నానాలు చేసి, శివ నామస్మరణ, శివలీలలు వింటూ.. పరవశిస్తారన్నారు. భక్తుల మొర విని, అనుగ్రహించే భోళా శంకరుడి కృప సర్వ జీవులపైనా ఉండాలని, రాష్ట్ర పురోభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహిని రెడ్డికి మరింత శక్తిని ప్రసాదించాలని కోరినట్లు తెలిపారు. సీఎం జగన్ దంపతుల తరపున మా దంపతులం పరమేశ్వరుడికి అభిషేకాలు, అమ్మవారికి అర్చనలు నిర్వహించామని తెలిపారు. రాజమండ్రి నగర ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని సదా శివుడిని ప్రార్థించినట్టు తెలిపారు. చిన్న నాటి నుంచి మహా శివరాత్రి రోజున పరమేశ్వరుడికి అభిషేకాలు, విశేషార్చనలు నిర్వహించడం ఆనవాయితీ అని చెప్పారు. శివరాత్రిని పురస్కరించుకుని రాజమండ్రి గోదావరి నది ఘాట్లు అన్నీ శుభ్రం చేసి, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించామని ఎంపీ భరత్ ఒక ప్రశ్నకు బదులుగా చెప్పారు. ఈ కార్యక్రమంలో వేణు యాదవ్, అజ్జారపు వాసు, నగర యూత్ ప్రెసిడెంట్ పీత రామకృష్ణ, చోడిసెట్టి సత్యవేణి, తిరగటి దుర్గ, గుడాల ప్రసాద్, మణికంఠ రెడ్డి, కృష్ణవేణి, అనంత లక్ష్మి, మరియు స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు...

# మహిళలు ఆత్మవిశ్వాసంతో ఆశయాల వైపు అడుగులు వెయ్యాలి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గందం సునీత



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**





అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆర్యాపురంలోని సాయిరామ్ ఫంక్షన్ హాల్ నందు తూర్పుగోదావరి జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ వారు నిర్వహించిన వేడుకలో తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గందం సునీత పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళల పురోగతితో సమాజం అభివృద్ధి బాటలో నడుస్తుందని అన్నారు. మహిళలు అన్ని రంగాలలో వారి విధులను నిర్వర్తించడం హర్షణీయమని అన్నారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ఆత్మవిశ్వాసంతో వారి ఆశయాల వైపు అడుగులు వేయాలని అన్నారు. మహిళలకు విద్యతో పాటు న్యాయ విజ్ఞానం అవసరమని, వారి సంక్షేమం మరియు రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నాయని తెలిపారు. మహిళల హక్కుల పరిరక్షణ కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కె. ప్రత్యూష కుమారి, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి కె. విజయ కుమారి, ఇతర మహిళా అభివృద్ధి మరియు సంక్షేమ అధికారులు, అంగన్‌వాడి కార్యకర్తలు, మహిళలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# నల్లమందుసందు మహాశివరాత్రి కమిటీ ఆధ్వర్యంలో మహాఅన్న సమారాధన

- ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీ భరత్,రుడా చైర్మన్ రౌతు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నల్లమందుసందు మహాశివరాత్రి కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం భక్తులకు మహా అన్న సమారాధన జరిగింది. నల్లమందుసందు వర్తకులు, ఫ్రెండ్స్ సర్కిల్, గంటాలమ్మ గుడివీధి వర్తకులు జ్యూయలరీ వర్తకులు, వెండి బంగారు నగల తయారీ తయారీ దారులు, కూరగాయల మార్కెట్



వ్యాపారుల సహాయ సహకారాలతో అత్యంత వైభవంగా మహాశివరాత్రి మహోత్సవాలు నిర్వహించారు. తెల్లవారు జామునుంచి పరమశివునికి విశిష్ట పూజలు చేశారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీ మార్గాని భరత్ రామ్, రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు మధ్యాహ్నం అన్న సమారాధన ప్రారంభించారు. సాయంత్రం శివభక్తి భజన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు అందనాపల్లి సత్యనారాయణ, దొండపాటి సత్యంబాబు, మామిడిపల్లి రామకృష్ణ, మాకాని సతీష్, మాకాని లక్ష్మణరావు ,అరవ శ్రీను, అడ్డాల సురేష్, రొక్కం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 9న దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ

-రాజమండ్రి మార్గాని ఏస్టేట్స్‌లో.. -రాజమండ్రి ఎంపీ భరత్

**రాజమండ్రి, మార్చి 8:**

గత డిసెంబరు నెలలో నిర్వహించిన శిబిరానికి హాజరైన దివ్యాంగులకు ఈ నెల 9వ తేదీ శనివారం ఉపకరణాలు అందజేయనున్నట్టు రాజమండ్రి ఎంపీ, సిటీ నియోజకవర్గ వైసీపీ కోఆర్డినేటర్ మార్గాని భరత్ రామ్ తెలిపారు. శుక్రవారం ఈ మేరకు ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం శనివారం ఉదయం 9గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. గత డిసెంబరు నెలలో దివ్యాంగులకు ఉపకరణాల నిమిత్తం నిర్వహించిన శిబిరానికి 601 మంది హాజరయ్యారని, వీరందరికీ రూ.1.27 కోట్లు విలువ చేసే 900 వివిధ ఉపకరణాలను అందజేస్తామని ఎంపీ తెలిపారు. మూడు చక్రాల బండ్లు, వినికిడి యంత్రాలు, కాలిపర్స్, చేతి కర్రలు తదితర పరికరాలతో పాటు.. 217 బ్యాటరీ మోటార్ మూడు చక్రాల బండ్లను అందజేయనున్నామని ఎంపీ భరత్ తెలిపారు. ఈ బ్యాటరీ మోటార్ మూడు చక్రాల బండ్లను ఎంపీ నిధులు రూ.38 లక్షలు మంజూరు చేసినట్లు ఎంపీ భరత్ తెలిపారు. శనివారం పరికరాలు తీసుకునేందుకు వచ్చే దివ్యాంగులు తప్పనిసరిగా రశీదు, లేదా ఆధార్ కార్డు తీసుకు రావాలన్నారు. వాటిని రేపటి శిబిరంలో చూపించి పేరు నమోదు చేసుకుంటే ఒక క్రమ పద్ధతిలో లబ్ధిదారులకు ఈ పరికరాలను అందజేయడం జరుగుతుందని ఆ ప్రకటనలో ఎంపీ భరత్ తెలిపారు.



# ఎంపీపీ వెంకటలక్ష్మికి ఘన సన్మానం

**రాజీవమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్**

మండల ఏజెన్సీ ప్రాంతమైన రాజవొమ్మంగి మండలం కింద్రా రామాలయం వద్ద ప్రపంచ మహిళ దినోత్సవ సందర్భంగా మండల ఎంపీపీ గోము వెంకట లక్ష్మికి మహిళలు అందరు కలిసి ఘనంగా సన్మానించారు, ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఇరవై సంఘాల మహిళలు పాల్గొన్నారు వీరితో పాటు పెద్దలు అయిన మహిలలు వార్డ్ మెంబెర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, జగనన్న ప్రభుత్వం వచ్చకే మహిళలకు గుర్తింపు వచ్చింది అని అమ్మ వడి, చేయూత, ఆసరా, 0 వడ్డీ అన్ని పదకలు మహిళలు ఖాతాలోనే నేరుగా పడే ఏర్పాటు చేసి యెక్కడ అవినీతి లేకుండా పాలన చేస్తున్నారు అని అన్నారు. ఈ కార్ర్యమమలో రాజపూడి రత్నం, కొండ్రపు నూకమ్మ, బండి పార్వతి, కోసూరి మంగతాయారు, పసిల రాజేశ్వరి గడ్డం అమ్మాజీ, కాశీ. ఇంకా భారీగా మహిళలు పాల్గొన్నారు...



# దేవాంగ మహిళా సంఘం ఆధ్వర్యంలో పులిహార వితరణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక జాంపేటలోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి శివాలయం ప్రాంగణంలో ఉన్న శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయం వద్ద శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరీదేవి జాంపేట దేవాంగ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పులిహార ప్రసాదాన్ని పంచిపెట్టడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షురాలు అల్లాడ శ్యామలాదేవి మాట్లాడుతూ ఉదయం 2000 మందికి, సాయంత్రం 500 మందికి పులిహార ప్రసాద వితరణ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం గౌరవ సలహాదారులు పడాల వీరభద్రరావు, జాంపేట దేవాంగ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు నల్లా రామారావు, పిచ్చిక అనిల్ అధ్యక్షులు అల్లాడ సూర్యప్రకాశరావు, శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరీదేవి జాంపేట దేవాంగ మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు అల్లాడ శ్యామలాదేవి, కార్యదర్శి బొమ్మన మాధురి, కోశాధికారి బొమ్మన గౌరీ, పడాల లక్ష్మి, ఉప్పు పుష్ప, ఉప్పు మల్లేశ్వరి, పుట్టా దేవి, గోరు జ్యోతి, బత్తుల అరుణ, అల్లాడ శ్రీదేవి, రెడ్డి బోస్, ఆకాశపు త్రినాథ్, పడాల ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారితే టీడీపీ- జనసేనల లక్ష్యం: బండారు మురళీ

- పెనుగుదురులో రెడ్డిపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

- ముఖ్య అతిధిగా పాల్గొని వీరమహిళలకు శుభాకాంక్షలు తెలిపిన తూము బన్ను

**కరప, విశ్వంవాయిస్ న్యూస్:**

సామాజిక, ఆర్ధిక, రాజకీయ రంగాల్లో మహిళలు స్వావలంబన సాధించేలా టీడీపీ - జనసేన పార్టీలు కృషి చేస్తున్నాయని జనసేన పార్టీ కరప మండల అధ్యక్షుడు బండారు మురళీ తెలిపారు. మహిళా సాధికారితే లక్ష్యంగా టీడీపీ - జనసేన పార్టీలు పని చేస్తాయని అయన తెలిపారు. టీడీపీ అధ్యక్షులు చంద్రబాబు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కాకినాడ రూరల్ ఉమ్మడి అభ్యర్థి పంతం నానాజీ సూచనలతో రెడ్డిపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కరప మండలం పెనుగుదురు గ్రామంలోని జనసేన నాయకులు రెడ్డిపల్లి భాస్కర్ గృహం వద్ద శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పంతం నానాజీ మేనల్లుడు తూము బన్ను పాల్గొని ఎంపీటీసీలు, వీరమహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బండారు మురళి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలను నయానో భయానో ఏకగ్రీవం చేసుకోవాలన్న అధికార పార్టీ కుట్రలను మన వీర మహిళలు నాడు భగ్నం చేశారన్నారు. జనసేనాని పిలుపు మేరకు ఆనాడు ఎన్నికల్లో ధైర్యంగా నిలబడి పోరాడింది మన మహిళలే అని అన్నారు. రెడ్డిపల్లి భాస్కర్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు అనేకంగా చేపడుతూ టీడీపీ - జనసేన ఉమ్మడి అభ్యర్థి పంతం నానాజీ గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు. అనంతరం పెద్దాపురప్పాడు, గురజానపల్లి, సిరిపురం ఎంపీటీసీలు పబ్బినీడి పద్మవతి, యండమూరి వీరవేణి, కే ధనలక్ష్మీలు కేకును కోసి మహిళా నేతలకు తినిపించారు. రెడ్డిపల్లి భాస్కర్ ఆద్వర్యంలో జనసేన పార్టీలో విజయం సాధించిందిన ఎంపీటీసీలు, వీరమహిళలను సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు



గంటా నానిబాబు, గౌరవ అధ్యక్షులు తుమ్మల సత్యనారాయణ, యాళ్ల హరినాద్, మాజీ ఎంపీటీసీ పుష్పలత, బోగిరెడ్డి కొండబాబు, గంగాధర్, ముద్రగడ రమేష్, మెందు గోవిందు, ముత్యాలరావు తదితర జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## మీనాక్షి సెప్టిక్లీన్ యూనియన్ ఓనర్స్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మీనాక్షి సెప్టిక్లీన్ యూనియన్ ఓనర్స్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక లలితానగర్లో ఉన్న సంఘ కార్యాలయంవద్ద భారీగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సతీమణి జక్కంపూడి రాజేశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు కరుణామయుడు శ్రీను మాట్లాడుతూ అందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియచేస్తూ నలభై మంది సభ్యులు గల తమ సంఘం సుమారు పదమూడు సంవత్సరాలు నుండి మహాశివరాత్రికి అన్న ప్రసాదవితరణ చేస్తున్నామన్నారు. సుమారు పదివేలమంది భక్తులకు అన్నప్రసాదం వితరణ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ముసలయ్య, రాజు, సత్తిరాజు, సాయి, ప్రసాద్, సాల్మన్, వెంకన్న, జేమ్స్, తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

## జి మూల పాలంలో దాట్ల బుచ్చిబాబు హరీష్ బాలయోగి జోరుగా ప్రచారం

- దాట్ల సుబ్బరాజు గెలుపుతో ప్రజా ప్రభుత్వానికి నాంది పలకాలని పిలుపునిచ్చిన
- అమలాపురం పార్లమెంట్ తెదేపా ఇంచార్జ్ హరీష్ బాలయోగి



**కాట్రేనికోన మండలం విశ్వం వాయిస్ న్యూస్:** ముమ్మిడివరంలో ఎన్నికల ప్రచార జోరు ఊపందుకుంది. తెలుగుదేశం- జనసేన ఉమ్మడి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు నియోజకవర్గంలోని కాట్రేనకోన మండలం బలుసు తిప్ప, మాసాల తిప్ప గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న టీడీపీ అమలాపురం పార్లమెంటు ఇన్చార్జ్ హరీష్ బాలయోగి.. ప్రచారంలో మాట్లాడారు. ప్రతి పల్లెలో టీడీపీ- జనసేన నాయకులకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల ఫలితాలేంటో ముందే స్పష్టం అవుతోందని పేర్కొన్నారు. ముమ్మిడివరంలో సుబ్బరాజుని అఖండ మెజార్టీతో గెలిపించి, ప్రజా ప్రభుత్వానికి నాంది పలకాలని ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందు ఆయన శివరాత్రి సందర్భంగా స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రచారంలో తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సాయి రత్నం సేవాసమితి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ




**రాజమహేంద్రవరం,విశ్వంవాయిస్ న్యూస్:** శ్రీ ఉమా కోటిలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నకు విచ్చేసే భక్తులకు స్థానిక కోటిలింగాలపేట లో శ్రీకనకదుర్గమ్మ గుడి ఎదురుగా ఉన్న హాలులో శ్రీ సాయి రత్నం సేవాసమితి ఆధ్వర్యంలో వేలాది మందికి చల్లని మజ్జిగను పంపిణీ చేశారు. వ్యవస్థాపకులు ఆకుల ఈశ్వరరావు, అధ్యక్షులు నీలాపు భాస్కరరావు రెడ్డి గౌరవ అధ్యక్షులు డాక్టర్ చంద్రగిరి కిరణ్ కుమార్లు మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుంచి వివిధ సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరము శివరాత్రికు విచ్చేసే భక్తులకు చల్లని మజ్జిగ ,పులిహోర, తదితర వాటిని పంచిపెట్టడానికి సహకరించిన భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. గత కోవిడ్ సమయంలో 450 కుటుంబాలకు బియ్యం కాయగూరలు నిత్యవసర వస్తువులు అందించినట్లు గుర్తు చేశారు. దంత వైద్య శిబిరం, ఆల్కట్ తోటలో అతిసారా వ్యాధి వ్యాప్తి చెందకుండా హెూమియో మందులు పంపిణీ చేసినట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ముళ్ళ శ్రీనివాస్, సహకారదర్శులు డాక్టర్ చంద్రగిరి రజనీకాంత్, వి రమేష్, రవితేజ, చిన్న, ఎన్ శివాని, ముళ్ళ దివ్య తేజ, రీహన్ బి కార్తిక్, వల్లభ శెట్టి వినయ్ రామ్, వి ప్రణీత్ సాయి, నోట్ల కుమార్, రామలింగం తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య పూజలో బత్తుల



**విశ్వంవాయిస్ న్యూస్:** సీతానగరం మండలం, వంగలపూడి గ్రామంలో మహా శివరాత్రి సందర్భంగా ప్రసిద్ధ దేవాలయం పట్టీసీమ వెళ్లే భక్తజనులకు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని శివయ్యకు పూలమాల వేసిన రాజానగరం నియోజకవర్గం జనసేన/ తెలుగుదేశం పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ. ఈ కార్యక్రమంలో వారి వెంట జనసేన పార్టీ సీనియర్ నాయకులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, పలువురు పెద్దలు పాల్గొన్నారు.

## స్నేహ ఫ్రెండ్ సర్కిల్ అధ్వర్యంలో 3000 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ

- సేవచేయడం ద్వారా మనసు తృప్తి నిస్తుంది






**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే మహాశివరాత్రి పురస్కరించుకుని స్నేహఫ్రెండ్ సర్కిల్ అధ్వర్యంలో అన్నప్రసాద వితరణ




నిర్వహించారు. స్థానిక కంబాల చేరువు కోర్టు సముదాయాలు సెంటర్లో శివరాత్రి సందర్భంగా గోదావరి స్నానాలు ఆచరించే 3000 మంది భక్తులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ముందుగా సభ్యులు అందరూ మహా శివుని చిత్రపటానికి పూల మాలలు వేసి, కొబ్బరికాయ కొట్టిన పూజించారు. ఈ కార్యక్రమాన్ని ప్రకాష్, బ్రహ్మం, మణికంఠ, శేఖర్, ప్రసాద్ పర్యవేక్షణలో వీరి కుటుంబాలతో స్వయంగా వీరి చేతులు మీదుగా వడ్డించారు. అనంతరం స్నేహ ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు మాట్లాడుతూ మా తరపున జిల్లాలో ఉండే ప్రజలందరికీ మహాశివరాత్రి సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ, సేవచేయడం ద్వారా మనసు తృప్తి నిస్తుంది, ప్రతి సంవత్సరం క్రమంగా చిన్న గా మొదలయ్యి ఈ సంవత్సరం 3000 మంది చేస్తున్నాం రానున్న రోజుల్లో ఇంకా అధికంగా చేస్తామని అన్నారు.

## గోదావరి పరిరక్షణ సమితి సభ్యుల శివరాత్రి భక్తులకు సేవలు

- పులిహోర, మంచినీళ్ల పాకెట్లు ఉచిత పంపిణీ

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** శుక్రవారం నాడు ఉదయం స్థానిక సీతంపేట దగ్గర గల వాటర్ ట్యాంక్లు వద్ద తేతలి కనికిరెడ్డి బస్టాండు శివరాత్రి మహా పర్వదిన సందర్భంగా పులిహోర ప్యాకెట్స్ మరియు మంచినీళ్ళ ప్యాకెట్స్ గోదావరి పరిరక్షణ సమితి అధ్యక్షులు టి.కే. విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో గోదావరి పరిరక్షణ సమితి సభ్యులు భక్తులకు అందించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ శివరాత్రి మహా పర్వదిన సందర్భంగా రాజమండ్రి చుట్టుపక్కల ప్రాంతాల నుండి ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్థానాలను ఆచరించి వివిధ



దేవాలయాలను భక్తులు సందర్శించి పూజలు చేసుకుని వారి స్వస్థలాలకు వెళ్ళే క్రమంలో రాజమండ్రిలోని ధార్మిక సంస్థలు మరియు దాతలు సాకారంతో రాజమండ్రి మొత్తం ప్రసాద వితరణలు విరివిగా చేస్తుంటారని దానిలో భాగంగా పులిహోర, మంచినీళ్ళ ప్యాకెట్లు వితరణ కార్యక్రమం ఈ పవిత్ర మహా శివరాత్రి రోజున చేపట్టామని అన్నారు. రాజమహేంద్రవరం ప్రజలు సహృదయం కలవారిని వారి సహృదయాన్ని ప్రతిసారి ప్రసాద వితరణ చేసి చాటుకుంటారని అన్నారు. ఈసారి నాలుగోవ వంతెన మీద నుంచి కాతేరు దగ్గర దిగి మల్లయ్యపేట మీదుగా పేపర్ మిల్లు సీతంపేట జంక్షన్ నుంచి వచ్చే బస్సులను మరియు భారీ వాహనాలను మల్లయ్య పేట నుంచి క్వారీ రోడ్డు మీదగా కంబాల చెరువు వచ్చేటట్టు అధికారులు ఏర్పాటు చెయ్యకపోవడం వల్ల భారీగా ట్రాఫిక్ జామ్ అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరి పరిరక్షణ సమితి సభ్యులు ఎస్.వి.వి. రెడ్డి, డాక్టర్ రాజశేఖర్, నాలం వెంకటేశ్వరరావు, ఆంజనేయులు, సురేష్, వెంకట్, శ్రీను పాల్గొన్నారు.

## మహిళలు జీవన శైలిని శాంతిదాయకంగా మార్చుకోవాలి

- మహిళలు ఏ విషయాల గురించి ఆందోళన పడవద్దు
- మహిళా కారాగారంలో మహిళా దినోత్సవం ఘనంగా




**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గంధం సునీత రాజమహేంద్రవరం మహిళా కారాగారం నందు జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరికీ మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. కారాగారంలో ఉన్న మహిళలు ఏ విషయాల గురించి ఆందోళన పడవద్దని, పరివర్తన గృహంలో వారి జీవన శైలిని శాంతిదాయకంగా మార్చుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ వివిధ నైపుణ్యాలను నేర్చుకోవడం వల్ల విడుదల అనంతరం ఆర్థికంగా బలపడేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. మహిళలందరూ ఉచిత న్యాయ సేవలు పొందేందుకు అర్హులని, ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలన్నారు. అంతేకాకుండా వారి కుటుంబ సభ్యులుకు, పిల్లలకు అందవలసిన సంక్షేమ పథకాలు అందకపోయినా, న్యాయ సమస్యల్లో ఉన్నా నిస్సందేహంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థను ఆశ్రయించ వచ్చని తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కె. ప్రత్యూష కుమారి మాట్లాడుతూ మహిళలకు, పిల్లలకు, బడుగు బలహీన వర్గాలకు సంస్థ అందిస్తున్న సేవల గురించి వివరించారు. వేడుకల్లో భాగంగా చేసిన నృత్య, నాటక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డి.ఐ.జి.రవి కిరణ్, ఓ.ఎన్.జి.సి. చీఫ్ జనరల్ మేనేజర్ మనీష శర్మ, జనరల్ మేనేజర్ సంగీత సాహు, మహిళా కారాగార సూపరింటిండెంట్ వసంత కుమారి, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీమూర్తులకు వందనం పాదాభివందనం గిరిజన రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు

**రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్** వర్కర్లు తమ సమస్యల పరిష్కారం కోసం అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు శు క్రవారం పిలుపునిచ్చారు, శుక్రవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద సిఐటియు మండల అధ్యక్షులు కే వెంకటలక్ష్మి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన లోతా రామారావు మాట్లాడుతూ, 20వ శతాబ్దంలో యూరప్‌కు చెందిన కార్మిక ఉద్యమం ద్వారా మహిళల హక్కుల కోసం చరిత్ర పుటల్లో నమోదైన అనేక ఉద్యమాల్లో ఈ ఉద్యమం ఒకటన్నారు, మొదటి మహిళా దినోత్సవాన్ని 1909 ఫిబ్రవరి 28న అమెరికాలో జరుపుకున్నారని తెలిపారు,



1908లో న్యూయార్క్‌లో జరిగిన గార్మెంట్ సమ్మె జ్ఞాపకార్థం సోషలిస్ట్ పార్టీ ఆఫ్ అమెరికా దీనిని నిర్వహించింది. ఈ నిరసనలో మహిళలు పని పరిస్థితులు సరిగా లేకపోవడంతో సమ్మెకు దిగారని దీని తరువాత, 1910లో, డెన్మార్క్‌లోని కోపెన్‌హాగన్‌లో జరిగిన అంతర్జాతీయ మహిళా సమావేశంలో క్లారా జెట్‌కిన్ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవాలని ప్రతిపాదించారని ఈ ప్రతిపాదనను ఏకగ్రీవంగా ఆమోదించారని, ఈ ప్రతిపాదన తర్వాత, 1911లో అనేక ఐరోపా దేశాలలో మొదటి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారని దీనిలో లక్షలాది మంది పాల్గొనేవారు మహిళల హక్కుల కోసం తమ గళాన్ని వినిపించారని తెలిపారు, ఆనాటి నుంచి నేటి వరకు మహిళల హక్కులు, ఆత్మగౌరవం కోసం గళం విప్పి నాటి నుంచి ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారుని తెలిపారు, అయితే ఐక్యరాజ్యసమితి 1975లో ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం ప్రారంభించిందిని రెండేళ్ల తర్వాత 1977లో యూఎన్ జనరల్ అసెంబ్?

## పార్లమెంట్ మరియు అసెంబ్లీ స్థానాలు అంశాలపై పోలీసు బలగాల అవగాహన కలిగి ఉండాలి ఎస్ పి ఎస్ శ్రీధర్

**అమలాపురం విశ్వ వాయిస్ ఎస్పీ కార్యాలయం న్యూస్** సార్వత్రిక ఎన్నికలు-2024 నేపథ్యంలో జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం చేరుకున్నకేంద్ర పోలీసు బలగాలు- జిల్లా ఎస్పి యస్. శ్రీధర్ రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాకు కేంద్ర పోలీసు బలగాలు చేరుకున్నాయి. జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు మరియు





ఎన్నికలు స్వేచ్ఛగా, సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు కేంద్ర పోలీసు దళాలు, జిల్లా పోలీసులు సమన్వయంగా పని చేయాలని జిల్లా ఎస్పీ యస్. శ్రీ ధర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పి.గన్నవరం కోకోనట్ డెల్టా ఫంక్షన్ హాల్లో సిఐఎస్ఎఫ్- 584 కంపెనీతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా యొక్క భౌగోళిక పరిస్థితులు, అసెంబ్లీ మరియు పార్లమెంటు స్థానాలు తదితర అంశాలపై పోలీసు బలగాలు అవగాహన కలిగి ఉండాలని తెలియజేసారు. ఎన్నికలు స్వేచ్ఛగా, సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అధికారులు, సిబ్బంది అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఒక టీం లాగా సమన్వయం చేసుకొని ఎన్నికలు విధులు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి పౌరుడు నిర్భయంగా వినియోగించు కునేందుకు, పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని, సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాల్లో మరింత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**విశ్వం వాయిస్ న్యూస్ అమలాపురం టౌన్** మహిళ అధ్యక్షురాలు పెచ్చేట్టి విజయలక్ష్మి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మాజీ ఎమ్మెల్యే అనందరావు క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశం లో విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళా సాధికారత దిశగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మరో కీలక నిర్ణయం తీసుకుని 'కలలకు రెక్కలు' అనే పేరుతో ఓ సరికొత్త పథకాన్ని మహిళల కోసం తీసుకొచ్చారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏ ఆడబిడ్డ కూడా చదువుకు సంబందించి డబ్బుల కొరతతో ఇంటికి పరిమితం కాకూడదనే ఆలోచనతో నూతన పథకాన్ని తీసుకుని వచ్చారని విజయలక్ష్మి అన్నారు. నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు గెల్లా మీనా కుమారి మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ఏ తెలుగింటి ఆడబిడ్డ కూడా నిదుల కొరత కారణంగా తమ కలలతో రాజీ పడాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమం వేగిరాజు వెంకట ప్రమీల, అప్పారి సుశీల, పేరూరి విజయలక్ష్మి, నిమ్మకాయల పద్మావతి, ముత్తబత్తుల అరుణ, యనమదల లక్ష్మీ, బోడ సీత, కాండ్రేగుల వాణి అచ్యుతం, మట్టపర్తి భారతి, గుమ్మళ్ల నాగమణి, లక్కింసెట్టి సూర్యకుమారి, అంజలి తదితరు మహిళలు పాల్గొన్నారు.

## కడియంలో ఘనంగా మహిళా దినోత్సవం



**కడియం,విశ్వం వాయిస్ న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని కమ్యూనిటీ పారామెడిక్స్ & ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తూర్పు గోదావరి జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం కడియం సీహెచ్ఎన్సీలో వుమెన్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శివశంకర్ వైద్యులు డాక్టర్ మోహన వంశీ, డాక్టర్ అరుణ, సీనియర్ నర్స్ వలీమా లను ఘనంగా సత్కరించారు. డాక్టర్ శివశంకర్ మాట్లాడుతూ మానవులను సృష్టించిన దేవుడు కూడా ఒక తల్లికి బిడ్డేనని, ఒక తల్లిగా, ఒక సోదరిగా, ఒక భార్యగా, కూతురుగా ప్రతి మగవాని విజయం వెనుక ఉండి ముందుకు నడిపించే స్త్రీ మూర్తులందరికీ, వైద్య వృత్తిలో ఉన్న స్త్రీ మూర్తులందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా మహిళాదినోత్సవ కేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శిరీష, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు, జిల్లాఅధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పీ దేవానందం, జిల్లా కోశాధికారి పి చిన్ని, మండల కోశాధికారి యు ప్రసాద్ బాబు, సుంకర శ్రీనివాస్, ఎన్ మెహెర్ సాగర్, సీహెచ్ ఎన్వీ కామరాజు, పీవీవీ సత్యనారాయణ స్టాఫ్ ఎల్జిబిత్, రేచర్ల రూత్, చిట్టి పాపా, మంగ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం న్యాయ విజ్ఞాన సదస్సు

- ముమ్మిడివరం మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జూనియర్ సివిల్ చర్చ్ మహమ్మద్ రహతుల్లా ఆధ్వర్యంలో






**ముమ్మిడివరం విశ్వం వాయిస్ న్యూస్** మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీ మహమ్మద్ రహతుల్లా ఆధ్వర్యంలో ముమ్మిడివరం ఐసిడిఎస్ ఆఫీసు నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం మరియు న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ముఖ్యంగా జడ్జిగారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి ఎనిమిదో తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటాం. సమాజంలో ఏ ఆడపిల్ల కన్నా అన్యాయం జరిగిన వారందరికీ న్యాయం జరగడానికి చట్టంలో అనేక రకాలైన పోక్సో, దిశా, నిర్భయ చట్టాలున్నాయి. వరకట్న వేధింపులు, వరకట్నం సాధింపులు ఇంకా జరుగుతున్నాయి. అవి ఇంకా తగ్గాలి. బాల్య వివాహాలు చేయరాదు, మహిళలు పనిచేసే ప్రదేశాల్లో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా దానికి రక్షణగా కొన్ని చట్టాలు ఉన్నాయి. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. సమాజంలో ఏ మహిళకైనా అన్యాయం జరిగిందో చట్టం వాళ్ళందరికీ సహాయంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.వి ప్రసాద్ రావు, ఏ జిపిటి శాంతి సుధా సీనియర్ అడ్వకేట్ దాసరి సత్యనారాయణ ఫ్యాన్ అడ్వకేట్ గుత్తుల శ్రీనివాస్, గ్రంధి రామారావు, ఎం. ఆలీ హసన్, కోన అఖిలేష్ రెడ్డి ఐటీడీఎస్ ఆఫీసర్, ముమ్మడివరం పోలీసు వారు, అంగన్వాడి వర్కర్స్ మరియు డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నేత్రపర్వం పార్వతి మల్లేశ్వరుల కల్యాణం

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని శంఖవరం మండలం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామికి శంఖవరంలోని దత్తత దేవాలయమైన శ్రీ పార్వతీ మల్లేశ్వర స్వామి దివ్ కల్యాణం బుధవారం రాత్రి కన్నుల పండుగగా జరిగింది. శివాలయం మండపంలో పార్వతీ, పరమేశ్వరులకు పట్టు వస్త్రాలను ధరింపచేసి, మంచి ముత్యాలు, ఆభరణాలు, వివిధ రకాల పూల మాలలతో ప్రత్యేకంగా దివ్య మనోహరంగా నూతన వధూవరులుగా అలంకరించారు. ఈ అలంకార సేవ అనంతరం శివ పార్వతులను కల్యాణ మూర్తుల రూపంలో వేద మంత్ర పఠనం, మంగళ వాయిద్యాల సంగీతం నడుమ గ్రామ వీధుల్లో ఊరేగించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఊరేగింపు దర్శనం తర్వాత శివాలయంలోని నూతన కల్యాణ మండపంలో వేదికపై అధిష్ఠింప జేశారు. సకల విఘ్నాధిపతి విఘ్నేశ్వరుడికి తొలి పూజలతో అర్చకులు కల్యాణ ఘట్టం ప్రారంభించారు. వధూ వరులు పార్వతి మల్లేశ్వర స్వామి కి అన్నవరం దేవస్థానం పాలక మండలి సభ్యులు నక్కా అశ్విని, నాగేశ్వరరావు దంపతులు



కల్యాణ పట్టు వస్త్రాలను అందజేశారు. పరమేశ్వరుడికి యజ్ఞోపవీత ధారణ చేసాక జీలకర్ర బెల్లం వధూవరుల తలపై ఉంచి కన్యా దానం చేసారు. వేదపండితులు నిర్ణయించిన సుముహూర్తంలో అమ్మ వారి మెడలో పరమేశ్వరుడు మాంగల్య ధారణ చేశారు. స్వామి, అమ్మవార్ల శిరస్సులపై ముత్యాల తలంబ్రాలను పోసి భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శివపార్వతుల కల్యాణ వేడుకను శివాలయ ప్రధాన అర్చకులు బ్రహ్మానంద శర్మ, ముష్టి పురుషోత్తం ఘనాపాటి, వేద పండితులు చిట్టి శివరామశర్మ, చామంతి వెంకటరెడ్డి, పాలంకి పట్టాభి రామమూర్తి, కుమార శర్మ, వైభవంగా జరిపించారు.

## ఘనంగా పండిత సదస్యం...

మండల కేంద్రం శంఖవరంలో గల శ్రీ పార్వతి మల్లేశ్వర స్వామి వార్ల కళ్యాణోత్సవ వేడుకల్లో భాగంగా శివాలయంలో శుక్రవారం వేద సదస్యం (పండిత సత్కారం) ఘనంగా నిర్వహించారు. శివాలయంలోని కళ్యాణ వేదికపై నూతన వధూవరులైన పార్వతీ మల్లేశ్వర స్వామి వార్ల ఉత్సవమూర్తులకు ఆలయ అర్చకులు రాంపల్లి బ్రహ్మానందశర్మ, మల్లేశ్వర కుమార్ శర్మ, సుబ్రహ్మణ్య శర్మ ప్రత్యేక పూజలు చేసారు. కళ్యాణశోభతో కళకళలాడుచున్న స్వామి, అమ్మవార్ల చెంత అన్నవరం దేవస్థానంకు చెందిన వేద పండితులు గంగాధరభట్ల అనిల్ కుమార్ శర్మ, వేదుల సూర్య నారాయణ శర్మ, దేవ పురోహితులు భాగవతి రాజశేఖర శర్మ వేద మంత్రోచ్చారణలతో తొలుత గణపతి పూజ, బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులతోపాటు, అష్ట దిక్పాలకుల ఆవాహన, నాలుగు వేదాల స్వస్తి గావించారు. స్వామి, అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వేదాశీర్వచనం గావించారు. నూతన వధూవరులైన స్వామి, అమ్మవార్ల చెంత నిర్వహించిన వేద సదస్యం ఆద్యంతం భక్తులను అలరించింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎంపీపి పర్వత రాజబాబు స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం అన్నవరం రత్నగిరి దేవస్థానం తరపున వేద పండితులు, ఆలయ అర్చకులను దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా అన్నవరం వేద పండితులు మాట్లాడుతూ నూతన వధూవరులైన స్వామి, అమ్మవార్ల చెంత వేద సదస్యం చేయడం వల్ల నూతన వధూవరులతోపాటు, ఆలకించిన దంపతులు అన్యోన్య దాంపత్యాన్ని గడుపుతారు అన్నారు. వారి కుటుంబాలు అష్ట ఐశ్వర్యాలతో తూలతూగుతారు అన్నారు. అనంతరం భక్తులకు స్వామి వారి కళ్యాణ తలంబ్రాలు, ప్రసాద వితరణ గావించారు. కార్యక్రమంలో అన్నవరం దేవస్థానం సిబ్బంది కె సురేష్ కుమార్, కె సతీష్, భక్తులు పర్వత వివేక్, కుసుమంచి లక్ష్మణరావు, ఆంజనేయులు, రంగా వీరబాబు, జట్లా రాంబాబు, పర్వత రామకృష్ణ, కంచర్ల రాయలు గుప్త, కాళ్ళ సత్తిబాబు, పిల్లా సూరిబాబు తదితరులు పాల్గొన్నారు...

## మన్యంలో భక్తిశ్రద్ధలతో శివరాత్రి మహోత్సవాలు



**రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్**

రాజవొమ్మంగి మండల ఏజెన్సీ ప్రాంతమైన రాజవొమ్మంగి మండలంలో వివిధ గ్రామాలలో శ్రీ మహా శివరాత్రి సందర్భంగా భక్తిశ్రద్ధలతో శివయ్య శివరాత్రి మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగినది, అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండల వ్యాప్తంగా భక్తులు శుక్రవారం శివరాత్రి పర్వదినాన భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు, రాజవొమ్మంగి జడ్డంగి కిరాబు వాతంగి శివాలయాల వద్ద భక్తులు బారులు తీరారు, మహిళలు నందీశ్వరునికి విశేషం పూజలు జరిపారు, కొంతమంది శివ భక్తులు దర్శనానికి వచ్చిన భక్తులకు పులిహోర దద్దోజనం మజ్జిగ పంచిపెట్టి తమ భక్తిని చాటుకున్నారు, సుమారు అన్ని శివాలయాల్లో శివరాత్రి మహోత్సవ సందర్భంగా భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం జరిపారు, రాజవమ్మంగి శ్రీ రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివయ్య కళ్యాణ మహోత్సవం సాయంత్రం జరుగుతుందని ఈ కళ్యాణ మహోత్సవానికి ప్రతి ఒక్క భక్తులు వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆలయం కమిటీ కోరారు, అదేవిధంగా స్థానిక 99 బిల్డింగ్స్ వెళ్లే దారిలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిలిపిన శివయ్యకు సుమారు 108 బిందువులతో నీళ్లతో అభిషేక కార్యక్రమాలు జరుగుతాయని భక్తులు ఎవరి మంది వచ్చి ఈ అభిషేకం కార్యక్రమంలో పాల్గొనాలని ఆలయ కమిటీ కోరారు..

## వైభవంగా శివరాత్రి మహోత్సవం..




**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

మండలంలో ఆయా గ్రామాలలో శివరాత్రి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మండలంలోని శుక్రవారం సోమేశ్వరంలో వేంచేసియున్న బాలాత్రిపుర సుందరి సమేత సోమేశ్వర స్వామి ఆలయంలో వర్తక సంఘం ఆధ్వర్యంలో 46వ శివరాత్రి మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. ఆలయ అర్చకులు పరిటాల సుబ్రహ్మణ్య శర్మ, పరిటాల సోమశేఖర శర్మల ఆధ్వర్యంలో వేద పండితులు వేకువజాము నుండి సోమేశ్వర స్వామికి అభిషేకాలు, అర్చనలు, లక్ష బిల్వార్చన నిర్వహించారు. లింగోద్భవ పూజలు, అభిషేకాలు చేశారు. అమ్మవారికి లక్ష కుంకుమార్చన నిర్వహించారు. వర్తక సంఘం ఆధ్వర్యంలో భారీ అన్న ప్రసాద వితరణ గావించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు, బాణాసంచా కాల్పులు ఏర్పాటు చేశారు. పరిసర గ్రామాల నుండే కాకుండా జిల్లాల నడుమూలల నుండి భక్తులు తరలివచ్చి సోమేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అలాగే వెదురుపాక పార్వతీ సమేత సోమేశ్వర స్వామి, రాయవరంలో ఉమా సమేత రాజరాజేశ్వర స్వామి ఆలయంలో, కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో, లొల్ల గ్రామంలో రామలింగేశ్వర స్వామి ఆలయంలో, చెల్లూరు అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో, వెంటూరు ఉమా సోమేశ్వరస్వామి ఆలయంలో, పసలపూడి రాజరాజేశ్వర స్వామి ఆలయంలో, వి.సావరం మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదిన పూజలు ఘనంగా నిర్వహించారు.

## మహా శివరాత్రి పర్వదినం రోజు వెలుగుచూసిన నందీశ్వరుడు:

**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్:**



అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గుండె పూడి గ్రామంలో శుక్రవారం పురాతన రాతి నంది విగ్రహం లభ్యమైనది. స్థానిక మేజర్ డ్రైన్ సమీపంలో ఆంజనేయ విగ్రహ ఏర్పాటుకు తవ్వకాలు జరుపుతుండగా విగ్రహం బయట పడ్డాదని స్థానికులు చెపుతున్నారు. మహాశివరాత్రి పర్వదినం రోజున నందీశ్వర ప్రతిమ బయట పడడంతో భక్తులు సంబ్రమాచర్యంలో మునిగితేలారు. మహాశివరాత్రి రోజు కావడంతో నందివిగ్రహంను చూసేందుకు భక్తులు వరుస కడుతున్నారు.

## కాకినాడ రూరల్ కోఆర్డినేటర్‌గా పిల్లి సత్యనారాయణమూర్తి

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:**

కాకినాడ రూరల్ నియోజకవర్గం కోఆర్డినేటర్‌గా పిల్లి సత్యనారాయణమూర్తిను తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు నియమించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన గతంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. అలాగే రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఈయన సతీమణి పిల్లి అనంతలక్ష్మి సంపర నియోజకవర్గం, కాకినాడ రూరల్ నియోజకవర్గం నుంచి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేస్తారు. అలాగే టీటీడీ బోర్డు డైరెక్టర్‌గా పనిచేశారు. ఇటీవల



కాకినాడ రూరల్ నుంచి టిడిపి సీటు ఆశించగా పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించగా పార్టీ కేడర్ అంతా అసంతృప్తితో ఉన్నారు. ఇప్పటివరకు కాకినాడ రూరల్‌కు ఇన్చార్జి లేకపోవడంతో తక్షణం ఉత్తర్వులు జారీచేశారు. పిల్లి సత్యనారాయణ మూర్తితో పాటు కటకంశెట్టి ప్రభాకర్ (బాబి)ని కూడా కోఆర్డినేటర్ గా ప్రకటించారు. ఈ సందర్భంగా పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతులను కాకినాడ రూరల్ టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి పంతం నానాజీ, మాజీ ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాసరావు, నాయకులు కోటగిరి మహేంద్ర బాబు, పంపన కన్నారావు, పులపకూర శుభ మహేష్, చీపురుపల్లి జయేంద్రబాబు, యాసలపు విష్ణు, మద్దూరి స్వామి, దేవు జమిందార్, గొల్లపల్లి బుజ్జి, చాట్రా ఇమ్మానుయేలు, బొజ్జా భవాని సాంబశివరావు, యాసలపు కన్నబాబు, మేడిశెట్టి ఏసు, ఎలగా లోవరాజు, యాళ్ల రాజా, నులుకుర్తి వీరన్న, పేపకాయల సత్తిబాబు, కాళ్ల శ్రీను, పెంకే వీరబాబు, దొమ్మేటి వెంకటరమణ, పెమ్మాడి శ్రీను, చల్మాజీ, కొల్లుబోయిన అచ్యుత్, సరిదే నాగా హరినాథ్, బాలకృష్ణ మోహన్, గుబ్బల ప్రసాద్ రావు, పిల్లి విజయ్ గోపాల్, వాసంశెట్టి అంజిబాబు తదితరులు అభినందించారు.

## తెలుగుదేశం జనసేన మహిళల ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**పి గన్నవరం విశ్వం వాయిస్ న్యూస్:**

తెలుగుదేశం కార్యాలయం వద్ద తెలుగు మహిళల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా సంసాని లక్ష్మి గౌరీ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు మహిళ నాయకురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి మాట్లాడుతూ ఒక మహిళ తల్లిగా, భార్యగా, చెల్లిగా స్త్రీ యొక్క ఔన్నత్యాన్ని సమాజంలో ప్రముఖ పాత్ర. పోషిస్తుంది అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలోనే మహిళలకు గుర్తింపు వచ్చిందని అన్నారు. మహిళల అభివృద్ధికి నాడు చంద్రబాబు ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని, మళ్లీ టీడీపీ జనసేన పొత్తులో వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వాన్ని ఏర్పాటు తెలుసుకోవాలని




పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పి. గన్నవరం మండల పరిషత్ అధ్యక్షురాలు గనిశెట్టి నాగలక్ష్మి. మాజీ ఎంపీపీ అంబటి భూలక్ష్మి. పి గన్నవరం మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షురాలు చెల్లి బోయిన గంగాదేవి. మాచవరం సర్పంచ్ నాగబత్తుల శాంతకుమారి. పి గన్నవరంసర్పంచ్ బొండాడ నాగమణి. మామిడికుదురు మండలం ఐటిడిపి అధ్యక్షురాలు చుట్టుగుళ్ల దుర్గావతి. తెలుగుదేశం మహిళాసోషల్ మీడియా అధ్యక్షురాలు మండపాటి అనిత. మట్టపర్తి భారతి. గుమ్మడి నాగమణి. మొండిపులంక ఎంపిటిసి ఉండరాజవరపు శాంతి కుమారి. ఎంపిటిసి పులపర్తి చినవెంకటలక్ష్మి. లంకల గన్నవరం ఉపసర్పంచ్ గనిశెట్టి గంగాభవాని. పి గన్నవరం వార్డ్ మెంబర్లు సుంకరసత్య శ్రీలక్ష్మి. పడమట సూర్యకుమారి తవిటికి సునీత. జనసేన వీర మహిళ పెంట ఏసుకుమారి. పులపర్తి పెద్దవెంకటలక్ష్మి. జనసేన వీర మహిళలు తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు...

## చంద్రబాబు పవన్‌ల నిర్ణయం నిజంగా మహిళల కలలకు రెక్కలే

### - నగర తెలుగు మహిళ అధ్యక్షురాలు కోసూరి చండీప్రియ

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

మహిళ దినోత్సవం సందర్భంగా మహిళా సాధికారత దిశగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మరో కీలక ముందడుగు వేశారని నగర తెలుగు మహిళ కమిటీ అధ్యక్షురాలు కోసూరి చండీప్రియ అన్నారు. ఈ మేరకు ఆమె మీడియాతో మాట్లాడుతూ మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు %--% పవన్ కళ్యాణ్ 'కలలకు రెక్కలు' అనే పేరుతో ఓ సరికొత్త పథకాన్ని మహిళల కోసం తీసుకొచ్చారన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఏ ఆడబిడ్డ కూడా చదువుకు సంబంధించి డబ్బుల కొరతతో ఇంటికి పరిమితం కాకూడదనే ఆలోచనతో నూతన పథకాన్ని తీసుకుని వచ్చారని పేర్కొన్నారు. ఏపీలో మహిళలకు వృత్తిపరమైన విద్యకు మార్గాలను అందించడంతో పాటు వారికి మరింత ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ పథకం ప్రధాన లక్ష్యమన్నారు. ఇంటర్మీడియట్ విజయవంతంగా పూర్తి చేసిన మహిళలు ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు అర్హులన్నారు. రాష్ట్రంలోని ఏ అడబిడ్డ కూడా ఆర్థిక పరిస్థితుల కారణంగా తమ కలలతో రాజీ పడకుండా వారి లక్ష్యాలను చేరుకునే దిశగా ఈ పథకం అడుగులు వేయిస్తుందన్నారు. ఈ పథకం కింద నమోదు చేసుకున్న మహిళలు తీసుకునే బ్యాంక్ లోన్ కు తెలుగుదేశం - జనసేన ఉమ్మడి ప్రభుత్వం బాధ్యత (హామీ) వహిస్తుందని, ఈ పథకం కింద కోర్సుల కోసం మహిళలు తీసుకునే మొత్తం రుణానికి సంబంధించిన వడ్డీని కూడా టీడీపీ- జనసేన ఉమ్మడి ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా ఏ తెలుగింటి ఆడబిడ్డ కూడా నిధుల కొరత కారణంగా తమ కలలతో రాజీ పడాల్సిన అవసరం లేకుండా ధీమాగా ఉండొచ్చన్నారు. ఈ పథకం కింద అర్హత ఉన్న మహిళలందరూ దేశంలో ఎక్కడైనా తమకు నచ్చిన ప్రొఫెషనల్ కోర్సులను అభ్యసించవచ్చన్నారు. లోన్‌ను ఎంచుకున్న విద్యార్థికి టీడీపీ- జేఎస్పీ ప్రభుత్వం రుణ హామీదారుగా నిలుస్తుందని, కోర్సును అభ్యసించే వరకు వడ్డీని పూర్తిగా ప్రభుత్వమే



భరిస్తుందన్నారు. మహిళలు ముందుగా వెబ్ సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలని రిజస్టర్ చేసుకున్న వారు సర్టిఫికేట్ పొందవచ్చన్నారు. 2024 జూన్ లో టీడీపీ - జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడుతుందని, అనంతరం రిజిస్టర్ చేసుకున్న మహిళలు తమ సమీపంలోని నోటిఫైడ్ బ్యాంక్ కు వెళ్లి తరువాత ప్రక్రియని పూర్తి చేసుకోవచ్చన్నారు. రిజిస్ట్రేషన్ లింక్ పొందడానికి 92612 92612కు మిస్డ్ కాల్ ఇవ్వాలని కోసూరి చండీప్రియ సూచించారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### గీతా ఫౌండేషన్ చైర్మన్ రాష్ట్ర వైసీపీ మహిళా విభాగం కార్యదర్శి దేవరపల్లి గీత ఆధ్వర్యంలో

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

స్థానిక గడియార స్తంభం వద్ద గీతా ఫౌండేషన్ చైర్ పర్సన్ రాష్ట్ర వైసిపి మహిళ విభాగం మహిళ కార్యదర్శి దేవరపల్లి గీత ఆధ్వర్యంలో పట్టణంలోని గడియార స్తంభం సెంటర్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం శుక్రవారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గీత మాట్లాడుతూ ప్రతి మహిళ చదువు ద్వారా రాణిస్తూ. మంచి ఉద్యోగాలు సంపాదించాలని అన్నారు. అలాగే వివిధ రంగాలలో మహిళలు ముందుకు రావాలని ఆమె



కోరారు. ఈ న్యాయవాదులు. డాక్టర్లు. సామాజిక వేత్త. గ్రామ సర్పంచులు. ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి సోదరీమణులు ఒకరికొకరు శుభాకాంక్షలు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యురాలు కుడిపూడి విజయలక్ష్మి. కారం శ్రావణి రవితేజ. డాక్టర్ అన్నపూర్ణ. తిరుకోటి సత్యవతి. లలిత. కాంద్రేగుల రేవతి కుమారి. పెనుమాల సునీత. దేవరపల్లి బేబీ సరోజినీ. పుణ్యమంతుల రజిని. డాక్టర్ కే అనుష. డాక్టర్ దేవరపల్లి షారోన్. బండారు మేరి. తదితరులు పాల్గొన్నారు...

## ఏలేశ్వరంలో భాజపా పార్టీ జెండా స్థూపాలు ప్రారంభం

**ఏలేశ్వరం.మార్చి08: విశ్వం వాయిస్ న్యూస్....**

ఏలేశ్వరం పట్టణంలో శుక్రవారంబీజేపీ కాకినాడ జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ పర్యటించి పట్టణంలో 3,6,20 బూత్‌లలో భాజపాపార్టీ జెండా స్థూపాలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలేశ్వరం అర్బన్ ,రూరల్ మండలంలో ఇప్పటివరకు 20 స్థూపాలు నిర్మాణం చేపట్టి జెండా ఆవిష్కరణలు చేసినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలతో పేద ప్రజలకు మేలు కలుగుతుందని రామ్ కుమార్ అన్నారు. ఈరోజు మహిళా దినోత్సవం సందర్భంగా ప్రధాని మోడీ ఉచిత ఉజ్వల గ్యాస్ పొందిన మహిళలకు గ్యాస్‌పై 100 రు.లు తగ్గించినట్లు ఆయన చెప్పారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి పూర్తి మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టిం వెంకట రమణ, గొల్లపల్లి త్రినాధ్, గొల్లపూడి సత్యనారాయణ, గణేష్, కొల్లా శ్రీనివాస్, విజయ థామస్, పాప రాజు, మళ్ళ మురళి, పతివాడ వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



## ఏలేశ్వరంలో వైసీపీ నుండి 30 కుటుంబాలు టిడిపిలో చేరిక..



**ఏలేశ్వరం. మార్చి 08. విశ్వం వాయిస్ న్యూస్..**

ఏలేశ్వరం నగర పంచాయతీ 6వ వార్డుకి చెందిన 30 కుటుంబాలు వైస్సార్సీపీని వీడి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ శ్రీ వరుపుల సత్య ప్రభ రాజా సమక్షంలో టీడీపీలో చేరారు. నగర పంచాయతీ కి చెందిన టీడీపీ నాయకురాలు నందా మాదవి, పడాల జ్యోతి గార్ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సత్య ప్రభ రాజా వారందరికి పార్టీ కండువాలు వేసి టీడీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సత్య ప్రభ రాజా మాట్లాడతూ అందరూ కలిసి పార్టీ కోసం పని చేయాలి అని కోరారు. పార్టీలో చేరిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఏలేశ్వరం నగర పంచాయతీ 6వ వార్డులో జరిగిన ఈ కార్యక్రమంలో కొరమాటి లక్ష్మి, గుడాల అనూష, కొప్పాడ కుమారి, గెద్ద పాప, కోనా రాజులమ్మ, కోరాడ పిచ్చమ్మ, బంక రవణమ్మ, మడికి శాంతి ప్రియ తదితరులు టీడీపీలో చేరారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు..

## మహిళలు అని రంగాల్లో ముందుండాలి

### - మహిళా చట్టాలను కఠినంగా అమలు చేయాలి - కోరుకొండ జాన్



**పి గన్నవరం విశ్వం వాయిస్ న్యూస్ :.**

పి.గన్నవరం 30పడకల ప్రభుత్వాసుపత్రి వద్ద అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా హాస్పిటల్ ఆవరణలో ఉన్న మాతృమూర్తి విగ్రహానికి మమత స్వచ్ఛంద సేవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కోరుకొండ జాన్ ఆధ్వర్యంలో స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ శిల్పా మాతృమూర్తి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా కోరుకొండ జాన్ మాట్లాడుతూ మహిళలను రక్షించడానికి ఎన్ని చట్టాలు ఉన్న మహిళలకు బాలికలకు పాఠశాలలోనూ ప్రభుత్వ కార్యాలయంలో కూడా మహిళలపై వేధింపులు ఎక్కువ అయ్యాయని మహిళలను వేధించే వారిని కులమత బేధాలు లేకుండా న్యాయపరమైన చట్టాలను కఠినముగా అమలుపరిచి బాధితులకు న్యాయం చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య సిబ్బంది నర్సులు పాల్గొని మాతృమూర్తి విగ్రహానికి పూలరేకలు ఉంచి నివాళులు అర్పించారు...

## కలలకు రెక్కలు...



**ఏలేశ్వరం.మార్చి 08. విశ్వం వాయిస్ న్యూస్....**

మ్యానిఫెస్టోలో టీడీపీ జనసేనలు ప్రవేశపెట్టిన కొత్తపథకం గురించి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ శ్రీ వరుపుల సత్యప్రభ మీడియాకు వివరించారు. ఏలేశ్వరంలో మహిళా దినోత్సవంను పురస్కరించుకొని ఆరవ వార్డ్ మహిళలు ఏర్పాటు చేసిన వేడుకలలో పాల్గొన్న సత్య ప్రభ రాజా ముందుగా ఈ పథకం గురించి స్థానిక మహిళలుకి వివరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ టీడీపీ, జనసేన తో కలిసి మహిళా దినోత్సవం సందర్భంగా కలలకు రెక్కలు అనే కొత్త పథకం మ్యానిఫెస్టోలో చేర్చాయి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ, జనసేనల కొత్త ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఈ పథకం అమలులోకి వస్తోంది అన్నారు. ఈ పథకం ద్వారా బ్యాంకు ఋణము పొండటానికి గ్యారంటీ ఇచ్చి. చదువు పూర్తి అయ్యే వరకు వడ్డీ ప్రభుత్వమే భరిస్తుంది అన్నారు. దేశంలో ఎక్కడైనా తెలుగింటి ఆడబిడ్డ చదుకోవచ్చు. వారికి నచ్చిన ప్రొఫెషనల్ కోర్సులను నేర్చుకోవచ్చు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే లోనుకి అర్హులు దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. 9261292612కి మిస్డ్‌కాల్ ఇచ్చి లింక్ పొందవచ్చు అన్నారు. కార్యక్రమంలో చందువోలు కోరాడ కృష్ణ. బి. గోపాలకృష్ణ. ఎం.నారాయణస్వామి.సామంతుల గోపి. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## కోకిల పాన్ షాప్ అధ్వర్యంలో భక్తులకు శీతలపానీయాలు పుచ్చకాయలు పంపిణీ



**రాజమహేంద్రవరం,విశ్వంవాయిస్ న్యూస్:** మహాశివరాత్రి పర్వదినాన భక్తులకు ఎన్నో సంస్థలు, ఎంతో మంది ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తుండగా మేము సైతం అంటూ స్థానిక కోటగుమ్మం వద్ద సాధారణ పాన్ షాప్ నడుపుకుంటున్న గెద్దం నాగేశ్వర రావు, నాగమణి దంపతులు తమకు తోచిన విధంగా మహాశివరాత్రి సందర్భంగా వచ్చిన భక్తులకు దాహార్తిని తీర్చే విధంగా శీతల పానీయాలు వితరణ చేశారు. ఈ సందర్భంగా గెద్దం నాగేశ్వరరావు మాట్లాడుతూ సుమారుగా పది సంవత్సరాలుగా మహాశివరాత్రి భక్తులకు తమకు తోచిన విధంగా సేవచేస్తున్నామన్నారు. సుమారు వెయ్యి మంది భక్తులకు శీతల పానీయాలు వితరణ చేశామన్నారు.

## శివరాత్రి మహొత్సవాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ ఇజ్రాయెల్



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గం అల్లవరం మండలం గోడి గ్రామంలో శుక్రవారం శ్రీ ఆనంద బాలయోగేశ్వరులు తప్పు ఆశ్రమంలో జరిగిన శివరాత్రి మహొత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి దర్శించుకుని ఆశీర్వాదాలు తీసుకున్న ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ తోట శ్రీదేవి నరసింహారావు ఎంపీటీసీ కాంగ్రేగుల శ్రీవాణి అచ్యుతం సత్యనారాయణ రేవు శ్రీనివాసరావు మాకే వెంకటరమణ బొంతు సుందర్రావు నిర్మలాదేవి వైసీపీ నాయకులు పరమట కిషోర్ బాబు సమనస మాజీ సర్పంచ్ పరమట నాగలక్ష్మి చిల్ల పురుషోత్తం రొక్కాల త్రిమూర్తులు తోట నాగేశ్వరరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## భగవంతుడు అందరికీ ఒక్కడే... బ్రహ్మకుమారి మాధవి..

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** భగవంతుడు భూమి మీదకు వచ్చిన గుర్తుగా మహాశివరాత్రి జరుపుకుంటారని బ్రహ్మకుమారి మాధవి అన్నారు. మండలంలోని శు క్రవారం పసలపూడి బ్రహ్మకుమారి ఓంశాంతి ఆశ్రమంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ద్వాదశ జ్యోతిర్లింగాలు ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారి మాధవి మాట్లాడుతూ శివరాత్రి అంటే భగవంతుని జన్మదినోత్సవమన్నారు. నిరాకారుడైన భగవంతుడు ఈ భూమి మీదకి కల్పాంతరంలో ఒక్కసారే వస్తారన్నారు. భగవంతుడు భూమి మీదకు వచ్చిన గుర్తుగా మహాశివరాత్రి జరుపుకుంటామన్నారు. భగవంతుడు అందరికీ ఒక్కడేనన్నారు. హిందువులు శివా అని, ముస్లింలు అల్లాఅని, క్రైస్తవులు యెహోవాని పిలురన్నారు. ఎవరు ఏ పేరుతో పిలిచినా, ఏ రూపంలో ఆరాధించినా భగవంతుడు ఒక్కడేనన్నారు. తొలుతగా జ్యోతిర్లింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధికసంఖ్యలో భక్తులు ఓంశాంతి ఆశ్రమానికి తరలివచ్చి జ్యోతిర్లింగాల దర్శించుకున్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో బ్రహ్మకుమారి మంజుల, శేషు ,సుధా, బి కె విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ జెండాల ఏర్పాటు విషయమై ఇరు పార్టీల మధ్య స్వల్ప ఉద్రిక్తత

**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం వంగలపూడి గ్రామ ఇసుక ర్యాంపు మీదుగా పట్టిసీమ తీర్థానికి వేలదిగా తరలి వెళ్ళే భక్తులను పురస్కరించుకుని తెదేపా మరియు వైకాపా పార్టీల అడ్వర్టైజ్మెంట్ కోసం ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు,



ఆపార్టీల జెండాల ఏర్పాటు పై ఇరుపార్టీల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది దాంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరు పార్టీలకు నచ్చజెప్పి పంపించారు.

## ఇంటిని సమాజాన్ని చక్కదిద్దే నైపుణ్యం మహిళలకు మాత్రమే సొంతం

**- అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో అనుశ్రీ సత్యనారాయణ**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మహిళలు సాధించిన విజయాలను గౌరవించేందుకే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇంచార్జ్ అత్తి (అనుశ్రీ) సత్యనారాయణ అన్నారు. స్థానిక గౌతమీ ఘాట్ నందు శేఖర్ నృత్యకళా ఫౌండేషన్ వారిచే శ్రీమతి శ్రీలత ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అత్తి సత్యనారాయణ పాల్గొని పలు రంగాల్లోని మహిళలకు అవార్డులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు మహిళలకు ఇళ్లలో అనేక ఆంక్షలు విధించేవారని కానీ ఇప్పుడు కాలంతో పాటు సమాజంలో అనేక మార్పులు వచ్చి మహిళలకు పురుషులతో సమాన అవకాశం ఇవ్వబడిందన్నారు. ప్రతిఅంశంలో స్వతంత్రంగా మరియు ఆత్మవిశ్వాసంతో అనేక విజయాలు సాధిస్తున్నారని ప్రశంసించారు. ఇంటి బాధ్యతతో పాటు సమాజాన్ని కూడా చక్కదిద్దే నైపుణ్యం కేవలం మహిళలకు మాత్రమే సొంతమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ వైవిడి ప్రసాద్ సిటీ కార్యదర్శి విన్నవాసు జనసేన యువ నాయకులు బయ్యపునీడి సూర్య మరియు జనసేన నాయకులు అవినాష్ పాల్గొన్నారు.

## సమాజాన్ని ఇంటిని చక్కదిద్దే నైపుణ్యం మహిళలకు మాత్రమే సొంతం

**-మహిళల అభివృద్దే దేశ ప్రగతికి సోపనాలు - అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో -నల్లమిల్లి వెంకటరెడ్డి**



**బిక్కవోలు విశ్వం వాయిస్ న్యూస్** తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం పంచాయతీ వద్ద మహిళదినోత్సవాన్ని గ్రామ సర్పంచ్ బుంగా రామారావు, ఉపసర్పంచ్ నల్లమిల్లి వెంకటరెడ్డి అధ్యర్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్లుకు, డ్వాక్రా యానిమేటర్లు, మహిళ వాలంటీర్లు మరియు మహిళ పారిశుద్య కార్మికులును ఘనంగా సత్కారించి వారి చేస్తున్న సేవలును కొనియాడారు. నల్లమిల్లి వెంకటరెడ్డి మాట్లాడుతూ మహిళల అభివృద్దే దేశ, రాష్ట్ర ప్రగతికి మరియు ఆర్దికాభివృద్ధికి సోపనాలు అని, వారిని గౌరవంగా మరీయు రక్షణగా చూసుకోవలసిన బాధ్యత మనందరి మీద ఉన్నదిని, తల్లిగా, భార్యగా, చెల్లిగా, కూతురుగా అనేక బంధాలు నిర్వర్తించడమే కాకుండా అనేక రంగాలులో మహిళలు అభీవృద్ధిని సాధిస్తున్నారుని అటువంటి మహిళ మణులును మహిళదినోత్సం రోజునే కాకుండా ప్రతిరోజు సమాన గౌరవం, మర్యాద ఇవ్వాలని అన్నారు. సర్పంచ్ రామారావు మాట్లాడుతూ సియం జగన్ మోహన్ రెడ్డి మహిళపక్షపాతి అని, ప్రతి రంగంలో మహిళలుకు పెద్ద పీట వారిని గౌరవిస్తున్నారుని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ అధికారి అశోక్, పంచాయతీ మెంబర్లు కొవ్వూరి మాలతి దేవి, సబ్బేళ్ల చిన్నారెడ్డి, దేవస్దానం ఛైర్మన్ ద్వారంపూడి వెంకటకృష్ణారెడ్డి, వైసిపి నాయకులు సత్తి శ్రీనివాస్ రెడ్డి, మల్లిడి వీర రాఘవరెడ్డి (చిన్న చంటి), ద్వారంపూడి సోమేశ్వరరెడ్డి, కొవ్వూరి నాగ రాజు రెడ్డి, నల్లమిల్లి రత్నారెడ్డి, కొవ్వూరి వెంకటరెడ్డి, కొర్ల వీరబాబు, ఎలా బుచ్చిలింగం, వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# మహిళ దినోత్సవ శుభాకాంక్షలు

**- కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు - హాజరైన కలక్టరేట్ ఉద్యోగులు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మహిళలు ఉద్యోగ, కుటుంబ బాధ్యతల నిర్వహణలో వత్తిడినీ అధిగమించడం చిన్న చిరునవ్వుతోనే సాధ్యం అవుతుందని జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత పేర్కొన్నారు. శు క్రవారం ఉదయం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ అధికారులు సిబ్బందితో కలెక్టర్ కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, నేడు మహిళలు పురుషులతో పాటు అన్ని రంగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించి ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఉద్యోగినులు ఉద్యోగ బాధ్యత లతో పాటు గృహిణిగా ఎంతో సమర్థవంతంగా ఇంట బయట తనదైన పాత్ర పోషించాల్సి ఉంటుందనీ అన్నారు. ఆ క్రమంలో ఒత్తిడికి గురి అవ్వకుండా ఏ సమస్యనైనా ఒక క్రమబద్ధమైన ప్రణాళికా సిద్ధం చేసుకోవడం ముఖ్యం అన్నారు. మన కోసం రోజులో కొంత సమయం కేటాయించుకోవడం, వ్యాయామం చేయడం, మనసుకి ఇష్టమైన వ్యాపకం చేసుకోవడం ముఖ్యం అన్నారు. గృహిణిగా, ఇల్లాలుగా, కూతురిగా, తల్లిగా ఉద్యోగిగా ఒకే సమయంలో విభిన్న పాత్రలను సమర్థవంతంగా చెయ్యాల్సి ఉంటుందన్నారు. ఈ వేడుకల్లో జిల్లా రెవెన్యూ అధికారి జి. నర్సింహులు, కేఆర్ఆర్సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆర్.. కృష్ణ నాయక్, ఏ వో బివిఎస్ రామారావు, కలెక్టర్ సి సి వెంకటేష్, డిటి ఎమ్. సునీల్, సురేష్, నాయుడు, కలక్టరేట్ మహిళా సిబ్బంది, డేటా ఎంట్రీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**- అమలాపురం పార్లమెంట్ ఇంచార్జ్ పెచ్చెట్టి విజయలక్ష్మి ఆధ్వర్యంలో**



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** స్థానిక ఎర్రవంతం దగ్గర గల టిడిపి కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అమలాపురం పార్లమెంట్ ఇంచార్జ్ పెచ్చెట్టి విజయలక్ష్మి ఆధ్వర్యంలో మహిళలు ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ జనసేన టిడిపి పార్టీలు ఉమ్మడి కూటమి కార్యాచరణలో ఇంటర్మీడియట్ చదువుకునే మహిళలుకు భరోసాగా కలలకు రెక్కలు కార్యక్రమాన్ని రూపొందించారని మహిళలు మొబైల్ ఫోన్ ద్వారా 92612 92612 ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు 2024లో ఉమ్మడి కూటమితో ముందుకు వెళుతూ విజయకేతం ఎగరవేస్తుందనిరాబోయే రోజుల్లో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం. చేస్తారని ఎవరైతే కలలకు రెక్కలు కార్యక్రమంలో నమోదైన వారికి సర్టిఫికెట్ ఇవ్వటమే కాకుండా 2024లో జనసేన తెలుగుదేశం ప్రభుత్వం కూటమి అండగా ప్రభుత్వమే హామీగా ఉంటూ రుణాలు ఇప్పించడం గాని ఉన్నత చదువులకి కావలసిన లోన్లు ఎటువంటి వడ్డీ లేకుండా ఇప్పించటం జరుగుతుందని ఈ యొక్క అవకాశాన్ని మహిళలు కి అంతర్జాతీయమహిళా దినోత్సవం రోజున కార్యక్రమాన్ని ప్రారంభించడం ఎంతో ఆనందదాయకమని పవన్ కళ్యాణ్ నారా చంద్రబాబునాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని టిడిపి మహిళలందరూ పెచ్చెటి విజయలక్ష్మికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పెచ్చెట్టి విజయలక్ష్మి మాకిరెడ్డి పూర్ణిమ మట్టపర్తి భారతి పేరూరు విజయలక్ష్మి గళ్ళ మీనకుమారి అప్పారి సుశీల ఆకుల శాంత నిర్మల లక్ష్మి నిమ్మకాయల పద్మ కాంగ్రేకులు వాణి అర్చుతం గుమ్మడి నాగమణి లెక్కించెట్టి సూర్యకుమారి మూతా బత్తుల అరుణ తదితరులు పాల్గొన్నారు...

## నేత్రపర్వం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణం



**బిక్కవోలు విశ్వం వాయిస్ న్యూస్** తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి (బ్రహ్మంగారిమఠం) వద్ద ప్రతి సంవత్సరం మహాశివరాత్రి రోజున జరుపుతారు దాని ప్రకారం ఈ సంవత్సరం నల్లమిల్లి వెంకటరెడ్డి మమత దంపతుల చేతుల మీదుగా బ్రహ్మంగారి కల్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిగిందని. కాలజ్ఞానంతో భవిష్యత్తులో జరిగే అన్ని విషయాలు ముందుగానే తెలియజేసిన కాలజ్ఞాని వీరబ్రహ్మంస్వామి అని అతనిని స్మరించుకోవడం, దర్శించుకోవడం ద్వారా భక్తులు ముక్తిని పొందుతారని పురోహితులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు...

## బలభద్రపురం సొసైటీలో డివిడెంట్ల పంపిణీ

**- సొసైటీ అభివృద్ధికి వెన్నుదన్నుగా నిలిచిన రైతులందరికీ కృతజ్ఞతలు :- అధ్యక్షులు ఎస్. వి. వి సత్యనారాయణ రెడ్డి**



**బిక్కవోలు విశ్వం వాయిస్ న్యూస్** బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం గత 13 సంవత్సరాలుగా సొసైటీ సభ్యులు నుండి నూటికి నూరు శాతం రుణాలను వసూలు చేయడం వల్ల ప్రతి సంవత్సరం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు( డి సి సి బి) కాకినాడ వారిచే ప్రత్యేక పురస్కారాలు అందుకోవడం జరుగుతుందని సొసైటీ అధ్యక్షులు ఎస్ వి వి సత్యనారాయణ రెడ్డి తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో 2013-14,2014-15, 2015-16,2016-17 సం.రాలకు సంభందించిన నాలుగేళ్లకు 16శాతం డివిడెంట్ 2,61, 577.00రూ. లను సంఘ సభ్యులు 1,114 మందికి, 2017-18, 2018-19, 2019-20 కు సంభందించిన మూడేళ్ళ డివిడెంట్ 15శాతం 4,70,332.00 రూ. లను 1220మంది సభ్యులకు వారివారి బ్యాంకు అకౌంట్లకు ట్రాన్స్ఫర్ చేయడం జరిగింది! ఇక 2020-21,2021-22,2022-23 కు సంభందించిన మూడేళ్ళ డివిడెంట్ 15 శాతం మొత్తం 6,71,302.00 రూ. లను కూడా అనుమతులు లభించిన వెంటనే సభ్యుల ఖాతాలకు జమచేయడం జరుగుతుందని చెప్పారు, సకాలంలో వడ్డీలు చెల్లించి సొసైటీ అభివృద్ధికి వెన్నుదన్నుగా నిలిచిన రైతులందరికీ సొసైటీ చైర్మన్ ఎస్ .వి .వి సత్యనారాయణ రెడ్డి, పర్సన్స్ సబ్బేళ్ల వీరరాఘవరెడ్డి, ఓగిరెడ్డి వీరలక్ష్మి భాస్కర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు...

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**విశ్వం వాయిస్ న్యూస్ అమలాపురం టౌన్** గీతా ఫౌండేషన్ చైర్ పర్సన్ రాష్ట్ర వైసిపి మహిళ విభాగం మహిళ కార్యదర్శి దేవరపల్లి గీత ఆధ్వర్యంలో పట్టణంలోని గడియార స్తంభం సెంటర్లో టీవీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం శుక్రవారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గీత మాట్లాడుతూ ప్రతి మహిళ చదువు ద్వారా రాణిస్తూ. మంచి ఉద్యోగాలు సంపాదించాలని అన్నారు. అలాగే వివిధ రంగాలలో మహిళలు ముందుకు రావాలని ఆమె కోరారు. ఈ న్యాయవాదులు. డాక్టర్లు. సామాజిక వేత్త. గ్రామ సర్పంచులు. ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్చేసి సోదరీమణులు ఒకరికొకరు శుభాకాంక్షలు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యురాలు కుడిపూడి విజయలక్ష్మి. కారం శ్రావణి రవితేజ. డాక్టర్ అన్నపూర్ణ. తిరుకోటి సత్యవతి. లలిత. కాంగ్రేగుల రేవతి కుమారి. పెనుమాల సునీత. దేవరపల్లి బేబీ సరోజినీ. పుణ్యమంతుల రజిని. డాక్టర్ కే అనుష. డాక్టర్ దేవరపల్లి షారోన్. బందారు మేరి. తదితరులు పాల్గొన్నారు...

## వైభవంగా 46వ శివరాత్రి మహొత్సవం..

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మండలంలో ఆయా గ్రామాలలో శివరాత్రి మహొత్సవం ఘనంగా నిర్వహించారు. మండలంలోని శుక్రవారం సోమేశ్వరంలో వేంచేసియున్న బాలా త్రిపుర సుందరి సమేత సోమేశ్వర స్వామి ఆలయంలో వర్తక సంఘం ఆధ్వర్యంలో 46వ శివరాత్రి మహొత్సవాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. ఆలయ అర్చకులు పరిటాల సుబ్రహ్మణ్య శర్మ, పరిటాల సోమశేఖర శర్మల ఆధ్వర్యంలో వేద పండితులు వేకువజాము నుండి సోమేశ్వర స్వామికి అభిషేకాలు, అర్చనలు, లక్ష బిల్వర్చన నిర్వహించారు. లింగోద్భవ పూజలు, అభిషేకాలు చేశారు. అమ్మవారికి లక్ష కుంకుమార్చన నిర్వహించారు. వర్తక సంఘం ఆధ్వర్యంలో భారీ అన్న ప్రసాద వితరణ గావించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు, బాణాసంచా కాల్పులు ఏర్పాటు చేశారు. పరిసర గ్రామాల నుండే కాకుండా జిల్లాల నడుమూలల నుండి భక్తులు తరలివచ్చి సోమేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అలాగే వెదురుపాక పార్వతీ సమేత సోమేశ్వర స్వామి, రాయవరంలో ఉమా సమేత రాజరాజేశ్వర స్వామి ఆలయంలో, కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో, లొల్ల గ్రామంలో రామలింగేశ్వర స్వామి ఆలయంలో, చెల్లూరు అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో, వెంటూరు ఉమా సోమేశ్వర స్వామి ఆలయంలో, పసలపూడి రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ,వి.సావరం మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదిన పూజలు ఘనంగా నిర్వహించారు.

## మహిళా హక్కులు కాలరాసే బిజెపి విధానాలపై వ్యతిరేకంగా పోరాడాలి

**రాజమహేంద్రవరం రూరల్,విశ్వం వాయిస్ న్యూస్:** బొమ్మూరు స్థానిక వెంకటగిరికొండపై ఐఎఫ్టియు కార్యాలయం లో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా మధ్యాహ్నం ప్రగతిశీల మహిళా సంఘం నగర నాయకులు కే వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో పిఓడబ్ల్యు నగర నాయకులు ఆకుల



హైమావతి, ఐఎఫ్టియు నాయకులు కే అప్పలరాజు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అన్ని రకాల దోపిడీ, అణచివేత, పీడన, వివక్ష నిరుంక్షత్వాలకు వ్యతిరేకంగా మహిళా హక్కులు సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. బిజెపి పాసిస్ట్, ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేయడం వల్ల మహిళలపై రోజురోజుకు హత్యలు, అత్యాచారాలు,అకృత్యాలు విపరీతంగా పెరిగే అన్నారు, ప్రభుత్వలు సంపన్న మహిళలతో హార్భావటంగా మహిళా దినోత్సవ కార్యక్రమాలు జరుపుతుందని విమర్శించారు. ఆడపిల్లలను తమ తల్లిదండ్రులు ఉన్నతవిద్యను, ఆత్మవిశ్వాసాన్ని అందించాలన్నారు. పోరాటాల ద్వారానే శ్రమిక మహిళలు తమ హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం నగర నాయకులు అయుష, పుష్ప, విజయ కుమారి, హైమా, శాంతి, ఐఎఫ్టియు నాయకులు కే అప్పలరాజు, సిహెచ్ సతీష్, వి భద్రం తదితరులు పాల్గొన్నారు.

## శైవాగమ వైభవంగా ఆలయ నృత్యోత్సవం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆలయ నృత్యానికి అంతర్జాతీయ ఖ్యాతిగా రాజమహేంద్రవరాన్ని నిలిపిన విఖ్యాత నాట్య పండితులు, ఋషితుల్యుడు డాక్టర్ సప్పా దుర్గాప్రసాద్ శ్రీ ఉమా మార్కండేయ స్వామి దేవస్థానంలో 41వ మహాశివరాత్రి నృత్యోత్సవం శైవాగమ వైభవంగా నిర్వహించారు. ఆలయంలోని నంది మండపంలో 11 మంది ఏకాదశ రుద్రస్వరూపాలుగా నృత్యారాధనం చేసి పుష్పాంజలి, వినాయక స్తోత్రం, శ్రీశైలశబ్దం వంటి శైవాగమ నర్తనాలతో శివారాధనం గావించారు. సప్పా దుర్గాప్రసాద్ పరిశోధించి పునః సృష్టి చేసిన ఎన్నో ప్రాచీన నర్తనాలు వైభవంగా నర్తించి ప్రాచీన ఆలయ నృత్య వైభవాన్ని కన్నులముందుంచి అశేష భక్తజనులను ఆనందపారవశ్యంలో ఓలలాడించారు. భాను ప్రసాద్ ప్రత్యేక నర్తకునిగా చేసిన ఈ నృత్యోత్సవంలో ఆశ్రిత, జ్ఞాన అక్షర, అక్షర అక్షర కీర్తి, అక్షర, పర్ణిత, యశస్విని, తేజశ్రీ, మనస్వి, శివాని, కామాక్షి, అద్భుతంగా నర్తించారు. నెల్లూరులో ఆర్కిటెక్ ప్రొఫెసర్గా చేస్తున్న మీనాక్షి తమిళనాడు నుంచి వచ్చి ఈ నృత్యోత్సవంలో నర్తించడం విశేషం. అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి ఆర్.శ్రీనివాసరావు ఆలయ ప్రముఖులు, అర్చకులు, పుర ప్రముఖులు 28 సంవత్సరాలుగా మార్కండేయునికి నృత్యార్చన చేస్తున్న ఏకైక నాట్య పండితుడు డాక్టర్ సప్పా దుర్గాప్రసాద్ను ఘనంగా సత్కరించారు. 12 మంది నర్తకీమణులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలతో సత్కరించారు.

## మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలి..



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలని క్లబ్ ఐ ఈ సి ఆఫీసర్ సివి ఎస్ఎన్ మూర్తి పేర్కొన్నారు. మండలంలోని వెదురుపాక లో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ ఐఈసి ఆఫీసర్ సివి ఎస్ఎన్ మూర్తి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలన్నారు. మహిళలను గౌరవించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు.అనంతరం మహిళ వాలంటీర్లు అంగర దుర్గాభవాని, కాకి శిరీష, నున్న మాధవి, కాకి విజయలక్ష్మిలను క్లబ్ ట్రెజరర్ నేతి శిరీష దుస్సాలవతో సన్మానించి, పుష్ప గుచ్చాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ చెక్క సురేష్ కుమార్, జిల్లా ఇంచార్జ్ నేతి శరత్ సతీష్కుమార్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.